1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

సీఎం రిప్రజెంటిషన్‌కు అనుమతి కల్పించకపోవడం అవమానపరచడమే

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-సుబేదారి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ, ఇతర 20 ప్రజాసంఘాల తరపున ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇప్పిస్తామని చెప్పి తీసుకు వెళ్లిన పోలీసులు కనీసం వినతి పత్రాలు తీసుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లిపోవడం అవమానపరచడమే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. శనివారం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష కోసం కలెక్టర్ ఆఫీస్‌లో జరిగిన సమావేశం అనంతరం సీపీఐ(ఎం) ఇతర ప్రజా సంఘాలతో వినతి పత్రాలు ఇప్పిస్తామని చెప్పి పోలీసులు అధికారులు కలెక్టర్ ఆఫీస్‌కి పిలిచారని, 3గంటలకు పైగా వేచి చూసినా సీఎంను కలువివ్వలేదని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ప్రజలను



అవమానపరచడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది సీఎంలను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని, నియంతత్వ ప్రభుత్వమని చెప్పుతున్న కేసిఆర్ కూడా ప్రతి పత్రాలు తీసుకున్నాడు కానీ ప్రజా ప్రభుత్వం అని చెప్పి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గొప్ప మాటలు చెబుతున్న సీఎం మాత్రం కనీసం ప్రజా సమస్యలు కాగితం రూపంలో తీసుకోవడానికి కూడా తీరిక లేదా అని విమర్శించారు. ఒక ప్రైవేట్ హాస్పటల్ ప్రారంభానికి ఇచ్చిన సమయం ప్రజా సమస్యలపై వెచ్చించక పోవడం చూస్తే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం త కోసం ట్రాఫిక్ ఆంక్షలు పెట్టొద్దని అనేక సందర్భాలలో చెప్పారు. కానీ వరంగల్‌లో మాత్రం అందుకు విరుద్ధంగా ట్రాఫిక్ ఆంక్షలు పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య, టి ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, మునిసిపల్ కార్మిక నాయకుడు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్స్ పార్క్ ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి







భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. శనివారం వరంగల్ నగర పర్యటనలో భాగంగా మధ్యాహ్నం గీసుగొండ మండలం శాయంపేటలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను మధ్యాహ్నం 1.15 గంటలకు సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను ఆడియో విజువల్స్ ప్రదర్శనలో తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో 'కైటెక్స్', 'యంగ్‌వన్' సంస్థల ప్రతినిధులతో సీఎం మాట్లాడారు. అనంతరం అనంతరం సీఎం మాట్లాడుతూ టెక్స్‌టైల్స్ పార్క్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నివేశనస్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. టెక్స్‌టైల్స్ పార్క్ సమగ్ర అభివృద్ధికి సీఎం పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు పార్క్‌లో ఎన్ని కంపెనీలు వచ్చాయి ?, ఎంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు ? అనే విషయాలను సీఎం ఆరా తీశారు. పార్క్ సమగ్రాభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను సీఎం తిలకించారు.

సీఎంకు ఘన స్వాగతం

వరంగల్ నగర పర్యటనకు విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి జిల్లాకు చెందిన రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ శాంతికుమార్, డిజిపి రవి గుప్తా, సిపి అంబర్‌కిషోర్‌ఝా పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. సీఎం వెంట సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులున్నారు.

వనమహోత్సవం లోగో ఆవిష్కరణ

కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వన మహోత్సవం లోగోను ఆవిష్కరించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మంత్రులు సైతం మొక్కలు నాటడం జరిగింది. గత ప్రభుత్వం హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహిస్తే రాష్ట్రంలో ఆ పథకం స్థానంలో వన మహోత్సవం పేరిట మొక్కల నాటడాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతికుమార్, డిజిపి రవి గుప్తా, విప్ డాక్టర్ రామచంద్రునాయక్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్ నాగరాజు, మామిడాల యశస్వినిరెడ్డి, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

అంచనాలను ఎలా పెంచారు..?

నిర్మాణ వ్యయం పెంపుపై ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశాలు

అధికారులపై సీఎం రేవంత్ ఆగ్రహం



వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ అంచనా వ్యయాన్ని ఎలా పెంచారు ? అని సీఎం రేవంత్ రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం వరంగల్ నగరంలో పర్యటించిన సీఎం మధ్యాహ్నం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఎలాంటి ఆమోదం లేకుండా అంచనా వ్యయాన్ని పెంచడాన్ని సీఎం తప్పుపట్టారు. రూ.1100 కోట్లు వున్న అంచనా వ్యయాన్ని రూ.1,726 కోట్లకు పెంచడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల అంచనా వ్యయాన్ని ఎలా పెంచుతారని సీరియస్ అయ్యారు. ఈపీసీ పద్ధతిలో పనులు చేపడుతున్నందున ఎలా అంచనాలను పెంచుతారని ప్రశ్నించారు. నిర్మాణ వ్యయం పెంచడంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచడం ఏమిటని ఘాటుగా స్పందించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాల్సిందేనన్నారు. సీఎం వెంట రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, చీఫ్ సెక్రటరీ శాంతికుమార్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు తదితరులున్నారు.

నేడు అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ వార్షికోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ వార్షికోత్సవ సమావేశన్ని నేడు (ఆదివారం) దేశాయిపేట రోడ్డులోని కె.ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తెలిపారు. శనివారం కాశిబుగ్గలోని అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రదీప్‌రావు మాట్లాడుతూ వార్షికోత్సవ సమావేశంలో 2023-2024 సంవత్సరానికి సంబంధించి వార్షిక నివేదిక పరిశీలన, ఆమోదం. ఆదాయ వ్యయాల పరిశీలన ఆమోదం, 2024-2025 సంవత్సరానికి అంచనా బడ్జెట్ పరిశీలన, ఆమోదం బ్యాంకు వివిధ నిల్వలను తిరిగి రాయబడిన పద్దుల పరిశీలన ఆమోదం, 2023-2024 మధ్యకాలంలో చేరిన నూతన సభ్యుల వాటాల కేటాయింపు సభ్యత్వంపై సమీక్ష తదితర అంశాలను చర్చిస్తామన్నారు. కావున వాటాదారులందరూ సకాలంలో సమావేశానికి హాజరై వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదించాలని కోరారు.



సత్యనారాయణకు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

గత 35 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పంచాయతీ కార్యదర్శిగా 15సంవత్సరాల పాటు పర్వతగిరి మండలంలోని బూరుగుమల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందిన జూకంటి సత్యనారాయణను మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ శంకర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, పర్వతగిరి ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

గత ప్రభుత్వంలో ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు చేస్తే 16వేలమంది వీఆర్ఏలను విద్యార్హత ఆధారంగా వివిధ శాఖలలో సర్దుబాటు చేసారనీ పూర్వ వీఆర్ఏ రాష్ట్ర జాయింట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ, జూనియర్ అసిస్టెంట్ రాజేష్ అన్నారు. శనివారం విలేకరులతో రాజేష్ మాట్లాడుతూ ల్యాండ్మైజేషన్‌లో పోస్టింగ్స్ రాని 168మందికి పోస్టింగ్స్ ఇవ్వాలని, మల్టీ జోనల్‌లో పోస్టింగ్స్ ఇచ్చిన వారికి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వడంతో పాటు వివిధ శాఖల్లోకి వెళ్లిన వీఆర్ఏలను తల్లి శాఖలోకి తీసుకురావాలనీ డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న వీఆర్ఏలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ఇప్పటికే చాలా మంది పూర్వ వీఆర్ఏలు ఆత్మహత్య చేసుకున్నారని, ప్రభుత్వం స్పందించి పూర్వ వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలన్నారు.



పౌరహక్కులను సద్వినియోగపరుచుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ


మండలంలోని నెక్కొండ తండాలో శనివారం పౌర హక్కుల దినోత్సవం గ్రామసభను నిర్వహించారు. పౌర హక్కుల దినోత్సవ గ్రామ సభకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ హెచ్. నరేందర్ హాజరై మాట్లాడారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. అధికారులను ప్రశ్నించి హక్కులను సాధించుకోవాలని, పౌర హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలని, పౌర హక్కుల పట్ల అధికారులు బాధ్యతగా, జవాబుదారీగా ఉంటారన్నారు. అనంతరం పౌరహక్కుల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, ఈదునూరి వెంకన్న, ఐసీడీఎస్ సూపర్వైజర్ వాసంతి, ఏఈఓ వసంత, హెచ్‌డబ్ల్యూఓ రాజేంద్రప్రసాద్, అంగన్వాడి టీచర్ సరస్వతి, పంచాయతీ సెక్రెటరీ మహ్మద్ పాల్గొన్నారు.

55వ సారి రక్తదానం చేసిన ఉషా భాస్కర్

- అభినందించిన ఎంజీఎం ఆర్ఎంఓ ప్రసాద్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేటకు చెందిన సేవా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్ శనివారం ఎంజీఎం రక్త నిధి కేంద్రంలో 55వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉషా భాస్కర్‌ను ఎంజీఎం హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ అప్పాల ప్రసాద్, ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి అభినందించి, ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాటా



డుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు, గర్భిణులు సరైన సమయంలో రక్తం అందక మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఉషాభాస్కర్ మానవత దక్పథంతో ముందుకు వచ్చి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడంతో పాటు వారి సేవ స్వచ్ఛంద సంస్థ బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా రక్తదాతలతో బాధితులకు సకాలంలో రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. భాస్కర్ స్ఫూర్తితో మరింత మంది ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ అరుణ, టెక్నీషియన్లు ప్రతిమ, శ్రీధర్, శ్రీనివాస్, రాజు, వీరన్న పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట

అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని పసర ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. శనివారం స్టేషన్ సిబ్బందితో కలిసి పసర పరిధిలోని దేవునిగుట్ట గుత్తిగూడెంను ఎస్సై సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్సై గూడెం గిరిజనులతో మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని, ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామానికి వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక మైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న వానాకాలం దృష్ట్యా వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. తరచూ గూడెంను సందర్శిస్తామని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి

పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

మెడికల్ కళాశాల, సమీకత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సమీకత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, సమీకత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అవసరమైతే అదనపు వర్కర్స్‌తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా మెడికల్ కళాశాలలో ఎన్ని కోర్సులు అందుబాటులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది. వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి అనే తదితర అంశాలను వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌లాల్, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆర్అండ్‌బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

గ్రామాలలో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలిని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజతో కలిసి తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, మండలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు , ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో, ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి, చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియజేయాలన్నారు. గ్రామస్థాయిలో రైతులు ఎక్కువగా ఎలాంటి పంటలను పండిస్తున్నారు దిగుబడి ఎంత వస్తుంది నూతన వంగడాలను సాగు చేస్తే రైతుకు మేలు జరుగుతుందా అనే అంశాలను కూడా నమోదు చేసుకోవాలని రైతుల పంట పొలాలను దష్టిలో ఉంచుకుని ఎలాంటి పంటలు వేస్తే రైతులకు అధిక దిగుబడి వస్తుందో అనే విషయాలను కూడా తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు , వెంకటాపురం, మండలాల మండల స్పెషల్ ఆఫీసర్‌లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ ఏకరూప దుస్తులను జులై 5వరకు సిద్ధం చేయాలి

అంగన్వాడి ఏకరూప దుస్తులను జూలై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డీఆర్‌డీఏ శ్రీనివాస్ కుమార్‌తో కలిసి పాల్సాబ్‌పల్లి గ్రామంలో మహిళ సంఘ సభ్యులు సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ఆసక్తి కలిగిన మహిళ స్వయం సంఘాల సభ్యులకు అందించినట్టు తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలని, క్రమ పద్ధతిలో కుట్టే ప్రక్రియ పూర్తి చేయాలని, నిర్ణయించిన గడువులోపు అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

సుమారు రూ.4లక్షల విలువ గల గంజాయి పట్టివేత

నిందితుడిపై కేసు నమోదు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

గంజాయిని తరలిస్తున్న నిందితుడిని శనివారం పోలీసులు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రములోని అటవి శాఖ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం సమయంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏటపాక మండలంలోని గుండాల కాలనీ గ్రామానికి చెందిన పిల్లం సోమరాజు కొడుకు వీర్రాజు వత్తిరీత్యా పెయింటర్‌గా పని చేస్తూ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నాడు. పోలీసులను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకుని విచారించినట్టు తెలిపారు. నాలుగు లక్షల విలువ గల 16కిలల గంజాయిని



స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మహేష్‌బాబాసాహెబ్ గీతే మాట్లాడుతూ గంజాయిని అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిందితులను పట్టుకున్న సీఐ శ్రీనివాస్ ఎస్సై దాసోద్దీన్‌లను ఆయన అభినందించారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రామారావు పోలీసులు గోపి, శ్రీనివాస్‌పాల్గొన్నారు.



పాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

విజయ పాల ఉత్పత్తిదారుల రాస్తారోకో

నవతెలంగాణ-గోవిందరావుపేట

పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించి పాల ఉత్పత్తిదారులను ఆదుకోవాలని గోవిందరావుపేట,తాడ్వాయి మండలాల పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో రెండు మండలాల విజయ పాల ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో 163వ జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు మాట్లాడుతూ పాత పద్ధతిలో మాదిరిగా ప్రతి 15రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లిస్తూ ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల పాల ఉత్పత్తిదారులు నష్టపోతున్నారని, తమ కష్టాలను గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హామీ మేరకు ప్రకటించిన లీటరుకు నాలుగు రూపాయల బోనస్‌ను, ఐదేండ్ల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పాడి పశువుపై ఇస్తానన్న పదివేల రూపాయల గ్రాంట్ బిల్లులను వెంటనే చెల్లించి ఉత్పత్తిదారులను ఆదుకోవాలని కోరారు. ఈ రాస్తారోకో కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం. మద్దినేని తేజ రాజు, బీజేపీ మండల అధ్యక్షులు పాల ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాల వల్ల పాల ఉత్పత్తిదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పాడి పరిశ్రమ ఇప్పటికే చాలా దెబ్బతిన్నదని ఈ పరిశ్రమను అభివద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయం పాడి పంటల మీదనే ఆధారపడి జీవిస్తారన్న నగ్నసత్యాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాల ఉత్పత్తిదారుల సమస్యలను గుర్తించి పరిష్కరించి పాడి పరిశ్రమను అభివద్ధి పథంలో నడిపించాలని అన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శనివారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో కొమ్మురాజు ఉప్పల్లయ్య ఇంట్లో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు స్థానిక ఎస్సై జి.వెంకన్ననాయక్ తన సిబ్బందితో కలసి పేకాట స్థావరంపై దాడి చేసినట్టు చెప్పారు. పేకాటాడుతున్న ఆడుతున్న ఐదుగురు వక్తులు కొమ్మురాజు ఉప్పల్లయ్య, బాసాని క్రాంతి, ఓర్సు శ్రీకాంత్, పుల్లూరి రాజు, చెన్నూరి కుమారస్వామిలను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. పేకాట రాయుళ్ల వద్ద నుంచి రూ.7,180 నగదు, 4మొబైల్ ఫోన్‌లు, 52పేక ముక్కలు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పెద్ద రాజు, చిన్న రాజు, లింగమూర్తి, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

కాకతీయ విశ్వవిద్యాలయ భూముల పరిరక్షణకు శ్రీకారం

- కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు ఇంచార్జ్ వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు ప్రహరి గోడ పనులు ప్రారంభించినట్టు కేయూ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి వెల్లడించారు, టెండర్ ల ప్రక్రియ పూర్తయినట్టు, నిర్మాణ ప్రాంతంలో క్లీనింగ్ మొదలయిన ట్టు, మొత్తం క్యాంపస్ చుట్టూ 7 కిలో మీటర్ల పైన చేపట్టే ఈ నిర్మాణానికి రూ.10కోట్లు వెచ్చిస్తున్నట్టు, ఇందుకు గాను జిల్లా యంత్రాంగం, కూడా, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులతో సంప్రదించినట్టు, 6 నెలలోపు పనిని పూర్తిచేసే విధంగా 'తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థ' పనులు ప్రారంభించినట్టు, మొదటగా ప్రధాన (కరీంనగర్ రోడ్) వైపు పనులు ప్రారంభమైనట్టు తెలిపారు. అదేవిధంగా నూతన 200 పడకల మహిళా వసతి గృహానికి కావలసిన మంచాలను కూడా సమకురుస్తునట్టు, ఇటీవల జరిగిన పాలక మండలి సమావేశంలో అనుమతి మంజూరైందని నూతనంగా నిర్మించిన కామన్ మెస్‌లో కూడా ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు వందల మంది విద్యార్థులు భోజనం చేసే విధంగా అవసరమైన డైనింగ్ టేబుల్‌ల కొనుగోలుకు అనుమతి వచ్చిందన్నారు.

విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం బయట బాలికల కొరకు వాష్ రూమ్‌లు, ఇతర మౌలిక సదుపాయాల కొరకు పెట్టిన ప్రతిపాదనలకు కుడా అనుమతి ఫైనాన్స్‌కమిటీలో, ఈసిలో అనుమతి వచ్చింది అని వెల్లడించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎస్.వాసుదేవరెడ్డి పనులను పర్యవేక్షణ చేస్తున్నారు అని, పనులు వేగవంతంగా, నాణ్యతతో పకడ్బందీగా జరగాలని ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ సూచించారని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకుంటున్నారని ఆచార్య మల్లారెడ్డి వెల్లడించారు.

నగరంలో ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ పర్యటన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సీఎం రేవంత్‌రెడ్డి హన్మకొండ పర్యటన నేపథ్యంలో ఇంధనశాఖ కార్యదర్శి, ట్రాన్స్‌కో,జెన్‌కో సీఎండీ రోనాల్డ్‌రోస్ హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ అతిథి గృహానికి వచ్చారు. ఈ సందర్భంగా టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. పదవీబాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా నగరానికి వచ్చిన సందర్భంగా సీఎండీ వరుణ్‌రెడ్డి మొదట నక్కలగుట్టలోని సబ్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి విద్యుత్‌సరఫరా విధానాన్ని పూర్తిగావివరించారు. 220/132/33 కేవీ ములుగురోడ్ నుండి విద్యుత్ సరఫరా అవుతుందని 33/11 కేవీ నక్కలగుట్ట ఫీడర్ నుండి సరఫరా సబ్‌స్టేషన్‌లో వచ్చిన సమయం, పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ల కెపాసిటీ, ఫీడర్లలోడ్ వివరాలను రోనాల్డ్‌రోస్‌కు సీఎండీ వివరించారు. అనంతరం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మీ సేవ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ గృహజ్యోతి పథకం గురించి వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. గృహజ్యోతి లబ్దిదారులు ప్రజాపాలనలో నమోదుచేసుకొని లబ్దిపొందని వారితో మాట్లాడుతూ వారు ప్రజా పాలనలో పొరపాటుగా నమోదు కావటంవల్ల రాలేదని వివరించారు. అందరికి గృహజ్యోతి వర్తిస్తుందన్నారు. అక్కడికక్కడే గృహజ్యోతి లబ్దిదారులకు వారి వివరాలను సరిచేసి లబ్దిచేకూరేలా చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి.మోహన్‌రావు, వి.తిరుపతిరెడ్డి, హన్మకొండ ఎస్ఈకే.వెంకటరమణ, డిఈ సాంబరెడ్డి, దర్శన్, జానకిరాంరెడ్డి, కె.అనిల్‌కుమార్, హన్మకొండ ఏడీఈ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి



సియం రేవంత్ రెడ్డి శనివారం కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఘనంగా ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్ కోసం ఆసక్తి, అనుభవము, ఉన్న వారిని మెప్మావారు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి క్యాంటీన్‌లు త్వరలో ప్రారంభిస్తామని స్టేట్ మిషన్ కో-ఆర్డినేటర్ పద్మ తెలిపారు. వీరికి ట్రెనింగ్ హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ మీద ట్రెనింగ్ ఉంటుందని తెలిపారు. ఆరునెలల వరకు వీళ్లకు శాలరీ ఉంటుందని, ఆ తర్వాత లాభాలలో వాటా ఉంటుందని ఆమె అన్నారు.

కార్మికుల ఆరోగ్య సంరక్షణకే ఉచిత వైద్య శిబిరాలు

నవతెలంగాణ-శాయంపేట



కార్మికుల ఆరోగ్యసంరక్షణ కోసం ప్రభుత్వం కార్మికశాఖ, సీ ఎస్ సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షల శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం సిఎస్సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో లేబర్‌కార్డు కలిగిన కార్మికుల కుటుంబాలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసుకున్న వారికి వారం రోజుల్లో రిపోర్టులను అందజేస్తామని వైద్యసిబ్బంది సూచించారు. ఈ శిబిరంలో జిల్లా కో-ఆర్డినేటర్ హరీష్, నాగరాజు, అనిల్,అపర్ణ,రాజశేఖర్,సందీప్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని అక్కంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లబోయిన రవియాదవ్ తల్లి కేతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అక్కంపేటలో రవియాదవ్ కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి కేతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూస కుమార స్వామి, రాయరాకుల బిక్షపతి, కే.అశోక్, ఎస్.కుమార్, ఎం.శ్రీనివాస్, ఆర్.కిషోర్, ఆర్.రవి పాల్గొన్నారు.

యువ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పిరమిడ్ టెక్నాలజీస్ కార్పోరేట్ ట్రైనర్ శివప్రసాద్‌మునిసామి



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువ పారిశ్రామిక వేత్తలుగా తిర్చిదిద్దడమే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముఖ్య లక్ష్యమని చెన్నైకి చెందిన పిరమిడ్ టెక్నాలజీ కార్పోరేట్ ట్రైనర్ శివప్రసాద్ మునిసామి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెమినార్ హాలులో కిట్స్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ అనే అంశంపై రెండు వారాల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ముఖ్య అతిథి శివప్రసాత్ మునిసామీ, ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, కంప్యూటర్ విభాగాల అధిపతులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెన్నైకి చెందిన పిరమిడ్ టెక్నాలజీస్ కార్పొరేట్ ట్రైనర్ శివ ప్రసాత్ మునిసామీ మాట్లాడుతూ కిట్స్ వారు అత్యాధునిక సాంకేతిక నిపుణుల శిక్షణ నిర్వహణకు ఇండస్ట్రీ నీడెడ్ ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వడం హర్షణీయమన్నారు. సాంకేతిక అధ్యాపకులను నిపుణులుగా, నిష్ణాతులుగా సమాయత్తం చేయడమే ఎఫ్‌డిపి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తద్వార విద్యార్థులకు ఉద్యోగ సముపార్జన శిక్షణ సులభతరం అవుతుందన్నారు. విద్యార్థులు స్టార్ట్-అప్‌లతో కూడిన యువ పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయ వచ్చున్నారు. కిట్స్ వరంగల్ ఏఐ, ఎంఎల్ రంగంలో సీఎస్ఈ, సీఎస్ఎన్, సీఎస్ఈ, ఐటీ వంటి అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు పరిశ్రమ సాంకేతికతలలో పారిశ్రామిక ఎఫ్‌డీపీని ఏర్పాటు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో కిట్స్ డీన్లు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్ పి.నిరంజన్‌రెడ్డి, ప్రొఫెసర్ ఎస్.నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ వి.శంకర్, ప్రొఫెసర్ టి.సెంథిల్ మురుగన్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్‌డి.ప్రభాకరాచారి, అధ్యాపక కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్ఏ.మోయిద్, గౌతమ్, బి.శ్రీనివాస్, రాజేష్‌తో150 మంది ఇంజనీరింగ్ అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యం అందించడం ఒక సామాజిక బాధ్యత : సీఎం రేవంత్‌రెడ్డి





- అత్యాధునిక సౌకర్యాలతో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించిన ముఖ్యమంత్రి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వైద్య రంగాన్ని విస్తరించాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా వరంగల్‌లో మెడికవర్ హాస్పిటల్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న అనంతరం హనుమకొండలోని హంటర్ రోడ్డు లోని నూతనంగా నిర్మించిన మెడికవర్ ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, విద్యుత్ అందుబాటులో ఉంటే విశ్వనగరంగా అభివృద్ధి సాధ్యమవుతుంది. హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఫార్మారంగం ఎప్పుడు చర్చకు వచ్చినా అందులో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉంటుందని వ్యాఖ్యానించారు. నాటి దేశ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దూరదృష్టి తో నాడు దేశంలోని వైద్య విధానాల్లో సమూలమైన మార్పులను తెచ్చేవిధంగా అభివృద్ధి ప్రణాళికలు చేపట్టినట్లు తెలిపారు.

వైద్యవిద్యను అభ్యసించిన అనంతరం అక్కడ నేర్చుకున్న ఫార్ములాలను దేశవ్యాప్తంగా విస్తరింపజేసే పరిజ్ఞానాన్ని చేపట్టి ఒక్కొక్కరిగా ఎంతో అభివృద్ధి చెందారని అందులో భాగంగానే నేడు ఫార్మా రంగంలో దిగ్గజంగా పే రుపొందిన డాక్టర్‌రెడ్డి ల్యాబ్స్‌వంటి నిపుణులు విస్తరింపజేసినట్లు ఆయన పేర్కొ న్నారు. రాజీవ్ గాంధీ చొరవతో తెలంగాణలో ఐటీ రంగం ఎంతో అభివృద్ధి చెం దిందని, దేశ విదేశాల్లో ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుందని వివరించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ పౌరుడికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వివరించారు.

రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి ఉచిత వైద్యం అందించి ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ కనవరుస్తామని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులను వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి ఎంతమంది వచ్చారని కాదు.. ఎంతమంది నవ్వుతూ ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లారనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. డబ్బుల కోణంలోకాదు సేవ చేయాలనే దృక్పథంతో సేవలందించినప్పుడే వృత్తిధర్మాన్ని కాపాడినట్లు అవుతుందని ఆయన తెలిపారు. వరంగల్ నగరానికి త్వరలో ఎయిర్ పోర్ట్ రాబోతోంది, టెక్స్‌టైల్ పార్కు త్వరలోనే అందుబాటులోకి రానుందన్నారు. వరంగల్ లో హెల్త్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కెఆర్.నాగరాజ్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మేయర్ గుండు సుధారాణి, మెడికవర్ ఆసుపత్రి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిల్‌కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌రెడ్డి, పి.హరికృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఏఆర్.కృష్ణ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ హాస్పిటల్‌ను ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటి?

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ హాస్పటల్ ను అభివద్ధి చేయాల్సింది పోయి కార్పొరేట్ హాస్పిటల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించడంలో ఆంతర్యమేమిటని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి, తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ కుమార్‌పల్లిలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రభుత్వ హాస్పటల్ పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాల్సింది పోయి ప్రైవేటు కార్పొరేట్ హాస్పటల్లో వైద్యవ్యాపారాన్ని పెంచి పోషించే విధంగా ముఖ్యమంత్రి స్థాయిలో హాస్పటల్లో ప్రారంభించడం అంటే ప్రభుత్వ వైద్యశాలలను విస్మరించినట్టు అవుతుందని, ప్రైవేటు హాస్పిటల్లో దోపిడీ ఇంకా పెరిగిపోతుందని, ఇప్పటికే వైద్యం పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రైవేటు వైద్యశాలల పట్ల ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం, మళ్లీ వారిని ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి హాస్పిటల్‌ను ప్రారంభిం చడం అంటే కార్పొరేట్ హాస్పిటల్ యజమాన్యాలు దోపిడీలో రెచ్చిపోతారని, ప్రజాపాలన అంటూ చెప్పుకునే ప్రభుత్వం ప్రజల సౌకర్యాల గురించి ఆలోచించాల్సింది పోయి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే కార్పొరేట్ హాస్పిటల్‌లను ప్రారంభించాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి ప్రారంభించే మెడికవర్ హాస్పిటల్ ఏమైనా పేదలకు ఉచితం వైద్యం అందిస్తుందని, దానికోసం అంత సమయం వేచ్చించాల్సిన అవసరం ఏముందని, అదే సమయం ప్రజల కోసం కేటాయిస్తే ప్రజా సమస్యలైనా తెలిసేది అని అన్నారు. ప్రభుత్వ హాస్పటల్ ను ప్రోత్సహించి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య వ్యాపారం పట్ల దష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, నాయకులు అనిల్, రవితేజ, రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విధాన నిర్ణయాల్లో స్టాటిస్టిక్స్‌దే ప్రధాన భూమిక



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జే.శ్రీనివాస్ అధ్యక్షతన, విభాగ సెమినార్ హాల్‌లో జూలై 29న భారతదేశ ఆధునిక గణాంకాల పితామహుడు ఆచార్య ప్రసన్నచంద్ర మహలనోబిస్ జయంతి సందర్భంగా నిర్వహించిన 'జాతీయ స్టాటిస్టిక్స్ డే' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డి ఆచార్య ప్రసన్న చంద్రమహలనోబిస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అయన దేశానికి అందించిన సేవలను గుర్తించారు. ముఖ్యనిర్ణయాలు, ప్రణాళికలు, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలో గణాంకాలు చాలా ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు సంప్రదాయ, నవీనమార్పులకు అనుగుణంగా స్టాటిస్టిక్స్‌ను నేర్చుకోవాన్నారు. కృత్రిమ మేధా నైపుణ్యాల లో కుడా స్టాటిస్టిక్స్ ఇతర శాస్త్రాల తో అనుసంధానించబడుతుందన్నారు.

క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ గణితం తో ముడిపడి ఉన్న గణాంకశాస్త్రం ఇతర శాస్త్రాలలో కుడా భాగమైందన్నారు. పరిశోధకుల తమ రిపోర్టింగ్ లో కుడా గణాంక శాస్త్ర సూత్రాలు, టెక్నిక్స్, టూల్స్‌కు ప్రధాన పాత్ర ఉంటుందన్నారు. అయితే పరిశోధకునికి ఈ విషయంలో జగ్రత అతిముఖ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్‌తోపాటు, విభాగ పార్ట్ టైం అధ్యాపకులు కళ్యాణి, గాయత్రి, హరికృష్ణ, సిబ్బంది సతీష్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా జూనియర్ కళాశాల

- మద్యం సేవించి సీసాలు పగలగొడుత్తు ఆకతాయిలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు



నవతెలంగాణ-ధర్మసాగర్

ఆకతాయి యువకులు మద్యం సేవించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలనే అడ్డాగా చేసుకున్న విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదుల ముందు మద్యంసేవించి శుక్రవారం రాత్రి సీసాలుపగులగొట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్ ఉదయం వాకింగ్ చేస్తున్న క్రమంలో కళాశాల ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి సీసాలను పగులగొట్టారని తెలిపారు. మ ద్యం ప్రియులు కళాశాలను అడ్డాగామార్చుకొని, మద్యం సేవించడమే కాకుండా సీసాలను పగలగొట్టడం చాలా దురదృష్టకరమన్నారు. కళాశాల నిర్వహణలో కట్టుదిట్టమైన ప్రహరీ గోడ లేకపోవడం కూడా మరో కారణమన్నారు. ఇలాంటి చర్యలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

చోద్యం చూస్తున్న అధికారులు

విద్యార్థుల భవిష్యత్‌కు బాటలువేసే విద్యాలయంలో ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు, వాకర్స్, మేధావులు డిమాండ్ చేస్తున్నారు. సీసీ పుటేజ్ ద్వారా దుండగులను గుర్తించి ఇలాంటి చర్యలు భవిష్యత్‌లో చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రహరీ గోడ లేక పోవడం పోకిరీలు, తాగుబోతులకి అడ్డాగా మారింది. గ్రామస్తులకు కళాశాల బాగుకోసం కనీస చొరవ లేదన్నారు. ఈ సందర్భంగా స్థానిక సి ఐ గారికి ఫిర్యాదు చేసి పెట్రోలింగ్ పెంచమని చెప్పడం జరిగిందని తెలిపారు. కాలేజ్ కి సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నిధులు రూ.10 లక్షలు మంజూరై ఉన్నాయని, సలీమ్ అనే కాంట్రాక్టర్ ఈ పనిని తీసుకున్నారని వివరించారు. కళాశాలకు దాత ఇచ్చిన భూమి సరిహద్దులు చూపించడం కోసం పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు, స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రాలు ఇచ్చామని, పనులు ప్రారంభిస్తే ఆక్రమణదారులు దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు.

ఇకనైనా రెవెన్యూ అధికారుల చొరవ చూపి భూమి హద్దులు పెడితే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

విద్యారంగ సమస్యలపై సీఎం స్పందించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కారించాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే

- హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒకటేనని హనుమకొండ జిల్లా జెడ్పి చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం సుధీర్ కుమార్ మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను తొక్కి వేయాలని ఉద్దేశంతో ఒక్కటైనాయ అన్నారు. బిజెపి ఉన్న దగ్గర కాంగ్రెస్ ఎంపీలను నామమాత్రం నిలబెట్టారు. కాంగ్రెస్ ఎంపీలు ఉన్న దగ్గర బిజెపి వారు నామ సంవత్సరంగా నిలబెట్టారు. ఇద్దరు కలిసి చెరి సగం పంచుకున్నారన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ ఆదాని విమర్శిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఆదానిని అలైబలయ్యి చేసుకుంటాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత రైతుబంధు, ఇప్పటివరకు వేయలేదన్నారు. అదేవిధంగా మామునూర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 1930 సంవత్సరంలోని 1875 ఎకరాలతో ఉండేదని, బహుళ జాతి కంపెనీలకు లాభం చేకూర్చేందుకు మోడీ ప్రభుత్వం జీఎంఆర్ కు 30 సంవత్సరాల అగ్రిమెంట్ చేసిందన్నారు.

ఈ సమావేశంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగడ నాగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సీనియర్ నాయకులు గొల్లే మహేందర్, తంగడ మహేందర్, దుగ్యాన్ని సమ్మయ్య, చెవుల కొమరయ్య, గోడిశాల వినయ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, విక్రం గౌడ్, మాజీ సర్పంచ్ దేవేందర్రావు, జంగం రాజు, కోరే రాజకుమార్, బోల శ్రీను ఉన్నారు.

డ్రైనేజీల్లో మున్సిపల్ సిబ్బంది పనులు

నవతెలంగాణ-పరకాల



పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు కనకదుర్గమ్మ గుడి సమీపంలో ప్రధాన డ్రైనేజీ చెత్తాచెదారంతో పేరుక పోవడంతో మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆదేశంసారం శనివారం సానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ లో పేరుకుపోయిన చెట్లపొదలను నరికివేసి, చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి తొలగించారు. అదేవిధంగా పట్టణంలో ఎక్కడ చెత్తాచెదారం పేరుకు పోయినా మున్సిపల్ సిబ్బంది వర్షాకాలం ముందస్తుగా అప్రమత్తమై డ్రైనేజీ ,సైడ్ కాలువల్లో చెత్తాచెదారం పేరకపోకుండా ఎప్పటికప్పుడు అధికారులు మున్సిపల్ సిబ్బందితో మమేకమై పరిశుభ్రతకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ జవాన్లు మహేష్, సతీష్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఊరికో మీ సేవా కేంద్రం

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణలోని ప్రతి గ్రామంలో మీ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని కేటాయించనుంది. ఇందుకోసం రూ. 2.50 లక్షల రుణాన్ని అందజేయనుంది. ఇంటర్ పాసైన మహిళలను మీసేవ ఆపరేటర్లుగా ఎంపిక చేసి, వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇచ్చి ఆగస్టు 15లోగా ప్రారంభించనుంది. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల, ఇతర భవనాల్లో ఈ మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలి

- జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా అభివద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని జెడ్పి వైస్ చైర్ పర్సన్ కల్లపు శోభ రఘుపతిరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశానికి జెడ్పీ సీఈవో విజయలక్ష్మి అధ్యక్షత వహించగా జెడ్పి వైస్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే జిల్లా అభివృద్ధిలో ముందుంటదని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌లాంటి రోగాలబారిన పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వానకాలం పంట సాగుపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అధికధరలు వసూలు చేస్తున్న మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారు లను ఆదేశించారు. గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, జోరుగ సదయ్య, గొర్రె సాగర్, గుడాల అరుణ, లింగమల్ల శారద, సాయిని విజయ ముత్యం, రేగొండ, మొగుళ్లపల్లి కో-ఆప్షన్ సభ్యులు, జిల్లాఅధికారులు డీఏఓ విజయభాస్కర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, వైద్యశాఖఅధికారి సిహెచ్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, భూపాలపల్లి సిడిపిఓ అవంతి, అన్ని శాఖల అధికారులు జెడ్పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో చేసే సేవలు మరువలేము

ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

విధి నిర్వహణలో ఉద్యోగి అంకితభావంతో చేసే సేవలు ఎన్నటికీ మరు వ లేమని ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం పర్చేస్ డిపార్ట్‌మెంట్‌లో అటెండర్‌గా పనిచేసి పదవీవిరమణ చేసిన పర్వెల్లి నరసయ్యను ఆయన శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ సేవలు అందించిన నరసయ్య శేష జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సాఫీగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎస్.జ్యోతి, డీజీఎం (పర్సనల్)అజ్మీరతుకారాం, డీజీఎం(ఏరియావర్క్‌షాప్) రాజారావు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని బంగ్లాపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన గోనెల వర్ష, అనుముల మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, నాయకులు బండి సుదర్శన్ గౌడ్, పున్నం చందర్ రావ్, రఫీ, పరుషరాములు, మహేందర్, సుధాకర్, ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సోమవారం ప్రజావాణి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సునీత తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా మండల ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మండల పరిధిలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలో మతిస్థిమితం లేని ఓ వ్యక్తి చెరువులో పడి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలోని కొత్తచెరువులో జరిగింది. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన పెంట రామన్న అనే వ్యక్తి మతిస్థిమితం లేక ఈనెల 28న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఎంత గాలించినా ఆచూకీ లభించలేదు. అదే గ్రామానికి చెందిన జాడీ రాజేందర్ అనే వ్యక్తి కొత్తచెరువు సమీపంలో వెళుతుండగా రామన్నకు చెందిన చెప్పులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా రామన్న మృతదేహం శనివారం లభించింది. మతుడి కుమారుడు పెంట స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెల మండలం సర్వాయిపేట గ్రామానికి బీజేవైఎం యూత్ అధ్యక్షులు లంగారి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితుడై మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్‌రావు, నాయకులు బౌతు రామ్ చందర్, దాసరి రాజు, దుర్గం ఆనంద్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసిలో నేడు బత్తుల చేరిక



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) లో నేడు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఐఎన్టియుసి భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో బత్తుల వెంకటేశ్వర్లు ఐ ఎన్ టి యు సి తీర్థం పుచ్చుకొనున్నారు. గత 15 ఏళ్లుగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) కు సేవలందించిన బత్తుల వెంకటేశ్వర్లు ప్రస్తుతం సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. తన పదవికి రాజీనామా చేసి, కార్మికుల పక్షాన నిరంతర పోరాటాలు చేసే బలమైన కార్మిక సంఘం ఐఎన్టియుసిలో కొంతమంది కార్యకర్తలతో చేరడానికి, కార్మికులకు మరింతసేవలు అందించడానికి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

నూతన విద్యా విధానంపై శిక్షణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో శనివారం నూతన విద్యా విధానంపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి చేపట్టాల్సిన విధివిధానాలపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా పిల్లల మెదడు అభివద్ధి ప్రక్రియ, బాల్య ఆరంభ దశ, సమగ్ర అభివద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, అభ్యసన మూలాలు, తరగతిగది నిర్వహణ పిల్లల అభివద్ధి పరిశీలన తోపాటు జూన్ జూలై నెలలకు సంబంధించిన సిలబస్ మొదలైన అంశాలపై శిక్షణ ఇస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మమత అరుణ నాగరాణి శివరాణి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



జిల్లా పరిపాలన అస్తవ్యస్తం

- పెత్తనమంతా ఆ అధికారిదే
- దొరికినంత దోచి దాసుకునుడే?
- అవగాహన లేని వారితో చిక్కులే...
- ఇలాంటి వారిని దూరం పెట్టాలని సూచనలు



నవతెలంగాణ-భూపాలపల్లి

పరిపాలన సౌలభ్యంకోసం ఏర్పాటైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిపాలన అస్తవ్యస్తమైంది. దీనకంతటికీ జిల్లాలో పెత్తనం చెలాయిస్తున్న ఆ అదనపు అధికారే కారణమంటూ చర్చ నడుస్తోంది. దీనిపై బహిరంగ వ్యాఖ్యానాలు చేయకపోయినా కొందరు అధికారులు అక్కడక్కడ గుసగుసలాడుకోవడం చర్చనీ యాంశమవుతోంది. అవగాహన లేని సిసిలు, అనుభవం లేని అధికారులతోనే సమస్యలు ఏర్పడుతున్నాయని తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తపరుస్తున్నారు. లేకుంటే ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

తుంటను దించి.. మొద్దును ఎత్తుకున్నట్లు

తుంటను దించి మొద్దును ఎత్తుకున్నట్లు ఉందని కొందరు జిల్లాఅధికారులు వెనుకటి సామెతను గుర్తు చేసుకుంటున్నారు. గతంలో ఉన్న అధికారులే మేలు అన్న భావన కిందిస్థాయిలో వ్యక్తమవుతోంది. ఎవరో చెప్పిన వాటిని పరిగణనలోకి తీసుకుని తమను తప్పుపడుతూ ఇబ్బందులకు గురి చేయడమేంటని ఉన్న తాధికారిపై జిల్లా అధికారులు గుర్రుగా ఉన్నారు. ఆ అధికారి ఏ బాధ్యతతో ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.

పెత్తనమంత అదనపు అధికారిదే

జిల్లాలో పెత్తనమంతా ఆ అధికారిదే అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారుల సమావేశంలో ఆ అధికారి చెప్పిన విషయాలనే చెబుతూ తమ విధులపై విసుగు తెప్పిస్తున్నాడని పలువురు జిల్లాస్థాయి అధికారుల నుండి సిబ్బంది వరకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రతి సమస్య తెలిసిన వ్యక్తిమరోఅధికారిపై ఆధారపడటం ఎంతవరకు సమంజసమని, తప్పుడు సలహాలు ఇచ్చేవారిని దూరం పెట్టాల్సింది పోయి, వాటినే పరిగణనలోకి తీసుకోవడం సరైందికాదని వాపోతున్నారు. ఆ అధికారి అక్రమంగా ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. దొరికినంతదోచి దాసుకోవడమే ఆయన నైజమనేది విశ్వసయనీయ సమాచారం. మరి కొద్దిరోజుల్లో ఉద్యోగ విరమణ ఉన్నా.. తన పదవీకాలం పొడిగించుకో వడానికి ఆయన చేయని ప్రయత్నాలు లేవట.

పుల్లారావు'గా నామకరణం...

ఆ అధికారికి కొందరు అధికారులు ముచ్చటగా పుల్లారావుగా నామకరణం చేసి చమత్కరి స్తున్నారు. జిల్లాలోజరిగే ఏ సమావేశంలోనైనా పాలనాధికారి ముందే అధికారులను అవహేళనచేసి మెప్పు పొందడమే ఆయన నైజమని గుసగుసలాడుతున్నారు. ఎవరివలలో పడకుండా ఉన్నతాధికారులు అప్రమత్తంగాఉంటేనే మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల నుంచి వ్యతిరేకత రానీయకుండా పాలనాధికారి ప్రత్యేక దృష్టిసారించి ఇలాంటిఅధి కారుల తీరుపై విచారణ చేపట్టి, పరిపాలన గాడిలో పెట్టాలని అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

- వీసీలో సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్



నవతెలంగాణ-భూపాలపల్లి

పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను వారం రోజులలోగా పరిష్కరించాలని సీసీఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కార స్వభావంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ రోజుల నుండి తహసిల్దార్, ఆర్డిఓ స్థాయిలోనే దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. 14 రకాల అంశాలతో కూడిన దరఖాస్తులు ధరణిలో పెండింగ్ ఉన్నాయని, అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజులలోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలలో నూతనంగా నిర్మించ బోతున్న సమీకత గురుకుల పాఠశాలలు, కళాశాలలకు స్థల సేకరణ చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 12 మండలాల్లో వివిధ కారణాల వల్ల 1826 దరఖాస్తులు పెండిగ్ లో ఉన్నాయని, పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు మూడురోజుల క్రితం తహశీల్దార్లు, ఆర్డిఓతో సమీక్ష నిర్వహించామని వారం రోజుల్లో పెండింగ్ ఉన్న అన్ని దరఖాస్తులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సమీకత గురుకుల పాఠశాలల కాంప్లెక్స్ కోసం ఘనపురం మండలం మైలారం శివారులో 40 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు.భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తు చేయుటపై ప్రజలకు అవగాహన కల్పనకు తహసీల్దార్ కార్యాలయాల్లో ధరణి డెస్క్ ద్వారా సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఏ నమూనాకు ఏ విధంగా దరఖాస్తు చేయాలన్న అంశాలపై ప్రజలకు అవగాహన కొరకు తహసీల్దార్. కార్యాలయాల్లోనూ మీ సేవా కేంద్రాల్లోను ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సక్సేషన్ కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలన తదుపరి వారసులకు నోటీస్ జారీ చేయాలని, ఎలాంటి అభ్యంతరం లేదని కుటుంబ సభ్యుల నుండి ధృవీకరణ తీసుకున్న తదుపరి మాత్రమే సక్సేషన్ చేయాలని ఆయన సూచించారు. ఏదేని దరఖాస్తు తిరస్కరిస్తే అందుకు కారణాలను దరఖాస్తు దారునికి లిఖిత పూర్వకంగా తెలియచేయాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దష్టికి తేవాలని ఆయన సూచించారు.

వరదల వల్ల ఎలాంటి ప్రాణహాని. కలుగకుండా ముందునుండే యంత్రాంగం సర్వంసన్నద్ధంగా ఉండాలని తెలిపారు. మండల స్థాయి వరద, కమ్యూనికేషన్ ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. మండల స్థాయి వరద ప్రణాళికలు. ఆధారంగా జిల్లాస్థాయి ప్రణాళిక తయారు చేయనున్నామని, సోమవారం వరకు మండలస్థాయి వరద ప్రణాళిక నివేదికలు అందచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.ముందస్తు సన్నద్ధత చాలా చాలా ముఖ్యమని అన్నారు. ముంపు ప్రాంత ప్రజల ను పునరాస కేంద్రాలకు తరలించాల్సి ఉం టుందని, అందువల్ల పునరావాస కేంద్రాలను గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గణాంక దర్శన పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

గణంకాల పితామహుడు ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినం పురస్కరించుకొని జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసి కార్యాలయంలో ముఖ్య ప్రణాళిక శాఖ తయారు చేసిన జిల్లా గణాంక దర్శని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీసీ మహల్ నోబిస్ గణాంకలు రూప కల్పనకు విశేష కషి చేసిన ఆయన విశిష్ట సేవలను కొనియాడారు. ప్రణాళికల రూపకల్పనలో ఆయన చేసిన గణాంకాలను ఇప్పటికీ ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. డాటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవటం అనే అంశంపై డాటా సేకరణ మరియు విశ్లేషణ గురించి ఆయన పేర్కొన్నారు. అంతకుముందు మహానుభావుని జన్మదినాన్ని పుష్కరించుకొని ముఖ్య ప్రణాళికఅధికారి కార్యాలయంలో జిల్లా ప్రణాళిక అధికారి శామ్యూల్ సిబ్బందితో కలిసి పీసీ మహల్ నోబిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రణాళిక అధికారులు, గణాంకాల అధికారులు రత్నమాల, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ అలివేలు, మహిన, భార్గవ్, సీనియర్ సహాయకులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందడం అదృష్టం : ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల కోసం అహర్నిశలు పనిచేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదష్టమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఎస్సై సిహెచ్.ఎస్ఎస్ ఆర్వి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్సైని సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించడం అభినందనీయన్నారు. ఎన్నోరకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్ఐ ప్రసాద్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి సూచించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, రిజర్వు ఇన్ స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం, పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఏఎస్ఐ ప్రతాపరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేష్, రిటైర్డ్ ఎస్సై ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడీ



నవతెలంగాణ-మహదేవపూర్

అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసుమతి మహదేవపూర్ మండలానికి శనివారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ఎల్కేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోగల పరిక్యులేషన్ ట్యాంక్, వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పరిశీలించి మండల కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల, టెక్నికల్ అసిస్టెంట్ తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గుడ్ గవర్నెన్స్ పారామీటర్స్ అయినా జాబ్‌కార్డ్ అప్డేషన్, సెవెన్ రిజిస్టర్, వర్క్ ఫైల్స్, వర్క్‌సైడ్ బోర్డ్, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏపీఓ కందికొండ రమేష్, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ మధుకర్, తిరుపతి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

'సురక్ష'లో నేడు ఉచిత సంతాన సాఫల్య శిబిరం



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సురక్షమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఫర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ గూటం రాంప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు. పట్టణ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు.

ప్రైవేట్ పాఠశాలలో ఫీజులను నియంత్రించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రవేట్ పాఠశాలలో ఫీజులను నియంత్రించాలనీ, జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఈ సంవత్సరం ఒక్కొక్క తరగతికి 4 వేల రూపాయల ఫీజులను పెంచారని అన్నారు. పేరెంట్స్ కమిటీ తీర్మానం లేకుండా, విద్యాశాఖ అధికారులకు తెలియకుండా విచ్చలవిడిగా ఎల్‌కేజి నుండి పదవ తరగతి వరకు ఫీజులను పెంచడం జరిగిందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో బుక్స్ అమ్మడం జరుగుతుందని అన్నారు. వెయ్యి రూపాయలకు అందుబాటులో దొరికే పుస్తకాలకు ఎనిమిది వేల రూపాయలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు.వెంటనే జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. పెంచిన ఫీజులను తగ్గించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆం దోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో తనిఖీలు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, మాతంగి దిలీప్,ఇందరపు అరవింద్, కళ్యాణ్ రక్షిత, స్వరూప పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించని పెట్రోల్ బంకులపై చర్య తీసుకోవాలి



నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ ఆదేశానుసారం వినియోగదారులకు సౌకర్యాలు కల్పించని పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం విలేర్లతో మాట్లాడుతూ మొగుళ్ళపల్లి, టేకుమట్ల, చిట్యాల మండలాల్లో ఉన్నటువంటి పెట్రోల్ బంకులలో ఎక్కడ కూడా పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు మంచి నీటి సౌకర్యం, బాత్రూం, వెహికల్స్ కు గాలి ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. వినియోగదారులు అనేక సందర్భాల్లో తెలిపినప్పటికీ వారు లెక్కచేయ డం లేదని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ కోసం వచ్చే వినియోగదారులకు ప్రభు త్వ నిబంధన ప్రకారం టాయిలెట్, వాటర్, గాలి, కోలతల పావులు అందుబాటు లో ఉంచాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పాటించడం లేదని పేర్కొన్నారు. ఒక లీటర్ పెట్రోల్ కొనుగోలు చేస్తే అందులో పాంట్స్ తక్కువ వచ్చి వాహనాలు మైలేజ్ ఇవ్వడం లేదని అన్నారు. కొలత పావులు కూడా అందుబాటులో ఉంచాలి అనే ఆదేశాలు ఉన్న పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. విజిలెన్స్ తనిఖీ అధికారులు పెట్రోల్ బంకులపై నిఘ ఉంచాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు సౌకర్యాలు పాటించని బంకులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జూలై 1న జరిగే సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని జంగేడు పిఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూలై 1న మధ్యాహ్నం 1గంటకు జరిగే సమావేశంలో రైతు బంధు పథకం విధి విధానాలపై ప్రత్యేక సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులు హాజర వుతారని తెలిపారు. కావున పిఏసిఎస్ పాలకవర్గం, రైతులు సకాలంలో హాజరై రైతుబంధు పథకం పై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

బదిలీలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా,మరీ ముఖ్యంగా స్పౌస్ పాయింట్లు వాడుకునే ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందీ కాకుండ పారదర్శకంగా నిర్వహించాలని జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల యస్‌సికాలనీ శనివారం జరిగిన ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ బాగా కషి చేసి విద్యార్థుల విద్యాభివద్ధికి తోడ్పడాలని పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచి రాష్ట్రంలో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం ఎం.రాజేందర్ జిల్లా విద్యా శాఖ అధికారిగా నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎల్కటి.శరత్ ,కురుసం అశోక్ కుమార్,గౌరవేణి మల్లేషం, పెంటి.శ్యామ్,కురుసం అనిల్,రామకష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎం సోదరుడిని తిరుపతిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిని శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు, రాష్ట్ర నాయకులు శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ పిఏసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి తదితరులు తిరుపతి రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రిని కలిసిన నరేష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ నూతనంగా ఎన్నుకోబడిన ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కండువాతో సన్మానించి పుష్పగుచ్చం అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోహన్ చరణ్ మాఝి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కలిసి చేసిన పనులను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు, తరువాత వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల గూర్చి తెలుసుకొని అభినందించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా సేవ చేస్తూ మొక్కవోని ధైర్యంతో అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి కావడం గొప్పవిషయమని ఇతని జీవిత ప్రస్థానం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని కొనియాడుతూ రాష్ట్ర ప్రజలకి సుభిక్షమైన సురక్ష సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు.



ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందించి ప్రజల మన్ననలు పొందాలి: కలెక్టర్

పదవి విరమణ పొందిన అధికారులకు సన్మానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆంజనేయరాజు, స్టాటిస్టికల్ అధికారి జితేందర్ రెడ్డిలు సతీసమేతంగా పాల్గొన్నారు. అలాగే ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని, వారిని అభినందించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలందించి, ప్రజలమన్నలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతి నిస్తాయన్నారు. పదవీ విరమణ ఉద్యోగానికే కాని మనసుకు కాదన్నారు. సమాజ సేవలో పాల్గొని తరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో.. సమస్యల పరిష్కారానికి కృషి..

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ



నవతెలంగాణ-పాలకుర్తి:

మండలంలోని దర్దెపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే యశస్వి రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ల ఆదేశాల మేరకు శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం దర్దెపల్లి గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూముల దండయ్య అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్‌లు పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ దుగ్యాల శ్రీనివాసరావు తాగునీటి బావులను తవ్వించగా గత పది సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయని విమర్శించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తలు ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకునేందుకు గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చర్చించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి గ్రామాలలో పార్టీ ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ మంద సోమయ్య, సీనియర్ నాయకులు, రామచంద్రం, సోమయ్య, యూత్‌నాయకులు నరేష్, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు కొనసాగాలంటే కామన్ స్కూల్ విధానమే మేలు

నవతెలంగాణ-జఫర్‌గడ్



పేద విద్యార్థులకు విద్య నందించే ప్రభుత్వ పాఠశాలలు ముందు కొనసాగాలంటే కామన్ స్కూల్ విద్యా విధానమే మేలని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కూనూర్ ఉన్నతపాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు సీర్లంచ రాజేందర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్ర మానికి హాజరైన లింగారెడ్డి మాట్లా డుతూ ఉన్నవాడికి, లేనివానికి ఒకే రకమైన విద్యనందించే కామన్ స్కూల్ విధానం గల పాఠశాలలు మన దేశానికి ఎంతో అవసరమని, 60 ఏళ్ళ క్రితమే ప్రముఖ విద్యావేత్త కొఠారి అభిప్రాయపడుతూ ఆమేరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేసారని పేర్కొన్నారు. కాని మన పాలకులు మొదట్నుండి పటిష్టమైన విద్యా విధానానికి తగిన ప్రణాళికలు రూపొందించలేదని దీంతో క్రమక్రమంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలంటేనే ఒక విధమైన చులకన భావం ఏర్పండిదన్నారు. మన రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని డీటీఎఫ్ మొదటి నుండి పోరాటాలు చేస్తుందన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బాగుపడుతుందని ప్రతి ఒక్కరూ ఆశించారని, కాని కులాల వారిగా గురుకులాలు ఏర్పడ్డాయని, ఇలాంటి రకమైన పాఠశాలలు ఏర్పడడం సమాజానికి ఏ మాత్రం శ్రేయస్కారం కాదన్నారు. రిటైర్డ్ అధ్యాపకుడు డాక్టర్ వెంగళ్ రెడ్డి మాట్లాడుతూ ఫిన్లాండ్, న్యూజిలాండ్ వంటి దేశాలు విద్యా విధానానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నాయని, అందుకే ఆయా దేశాలు అన్ని రంగాలలో బాగు పడుతున్నాయన్నారు. ఉపాధ్యాయుడు బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థులతో మమేకమై పనిచేసినప్పుడే వారి అభిమానాన్ని ఉపాధ్యాయులు పొందగలుగుతారన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు డీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున రాజేందర్ దంతులను ఘనంగా సన్మాంచారు.

ధరణి ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), రెవెన్యూ అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, ధరణి దరఖాస్తులు ఇప్పటివరకు పూర్తైనవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు, మండలాల వారీగా వచ్చిన ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, తదితర అంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించి, ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మిగితా ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, ఈ దరఖాస్తుల ప్రక్రియలో సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లను స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని, పెండింగ్ దరఖాస్తుల డేటా కరెక్షన్స్, కోర్టు కేసులు, మ్యుటేషన్, తదితర మాడ్యుల్స్ ను పరిష్కరించి, వెంటనే డిస్పోజ్ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, ఈడీఎం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



నీట్ పరీక్షను ఎన్‌టీఏ సంస్థను వెంటనే రద్దు చేయాలి



విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నీట్ పరీక్షను ఎన్‌టీఏ సంస్థను వెంటనే రద్దు చేయాలని జనగామ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కలెక్టరేట్ వద్ద విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపి, పరిపాలనాధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని చొక్కయ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో పరీక్ష వ్యవస్థ అనేది మూల స్తంభమని, విశ్వసనీయతను కోల్పోతే మొత్తం విద్యా వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. నీట్ పరీక్ష ఇప్పుడు విశ్వసనీయతను కోల్పోయిందని, 23 లక్షల మంది విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పరీక్షకు తయారయ్యారని వారి కష్టం బూడిదలో పోసిన పన్నీరు లాగా అయిపోయిందని ఆవేదన చెందారు. జవాబులు రాయని దాదాపు 50 వేల మంది విద్యార్థులకు ఎన్‌టీఏ అధికారులు మార్కులు ఇచ్చారని, ఫలితంగా ఎన్నడూ లేని విధంగా 67 మంది విద్యార్థులకు మొదటి ర్యాంకు వచ్చిందని, ఇన్ని తీవ్రమైన అవకతవకలు జరిగాయి కాబట్టి నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్‌ఐఏ సెంట్రల్ యూనివర్సిటీలల్లో ప్రవేశం కొరకు నెట్ పరీక్ష నిర్వహిస్తుందని, అక్కడ కూడా పేపర్లు లీకేజీలు అవడం, అమ్ముకోవడం జరిగాయి కాబట్టి ఇటీవల ప్రభుత్వమే నెట్ పరీక్షను రద్దు చేసిందని, ఇటువంటి పరిస్థితులలో ఎన్డీఏ నీట్, నెట్, ఇతర పరీక్షల విషయంలో సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించడం లేదు కనుక నెట్ ను కూడా రద్దు చేయాలన్నారు. ఎన్‌ఐఏ ముందు నుంచి ఉన్నప్పటికీ జాతీయ విద్యా విధానం ద్వారా దానికి విధానపరమైన ఆమోదం దొరికిందని, ఈ విధానాల వలన అటు యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలకు, సమైక్య స్ఫూర్తికి భంగం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి వాటిని రాష్ట్రాలకు, యూనివర్సిటీలకు అప్పగించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రంను జిల్లా పరిపాలనాధికారి రవీందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు నాగులరాజు, దివాకర్‌రెడ్డి, రాజారెడ్డి, ఎం.లక్ష్మణ్ జి.వసంత, ఉమాదేవి, శ్రీనివాసచారి, ఆంజనేయ చారి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయోధాయకం

జిల్లా లయన్స్ గవర్నర్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఏ సంస్థలోనైనా నాణ్యతతో కూడిన ప్రగతి శ్రేయోధాయకమని లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జనగామలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ సంస్థలో కూడా నాణ్యతతో కూడిన ప్రగతి జరగాలని అదే శ్రేయోదాయకమని ఆయన ఆకాంక్షించారు. వెంకటరెడ్డి ఆస్ట్రేలియాలోని మేల్బోర్న్ లో జరిగిన. 106వ అంతర్జాతీయ లయన్స్ మహాసభలో అవిభక్త వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన 320-ఎఫ్ జిల్లా గవర్నర్‌గా పదవీ ప్రమాణ స్వీకారం చేసి వచ్చిన సందర్భంగా జనగామ ప్రాంతానికి చెందిన 7, 8 రీజియన్ ల లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు 8 వ రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ సంస్థ విశ్వవ్యాప్తంగా 200 పైగా దేశాలలో విస్తరించిందని ఇంకా మన సేవలు విస్తృత పరిచేందుకు సభ్యుల సంఖ్య పెంచాలని సంస్థ ఆశయమన్నారు. ఇందుకు అనుగుణంగానే ప్రగతి అటు సేవలోనూ ఇటు సభ్యత్వాల పెంపుదల సాధించాలన్నారు. జిల్లా ప్రణాళిక అమలు చేయుటలో సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తొలుత 7 వ రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి స్వాగతం తెలిపారు. పూర్వ జిల్లా గవర్నర్లు కే.గోవింద రాజ్‌డాక్టర్ డీ లవకుమార్ రెడ్డి, డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, టి.లక్ష్మినరసింహారావు, కన్న పరశురాములు, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ కదిరె రాజశేఖర్‌రెడ్డి, పూర్వ రీజియన్ చైర్మన్ లు అల్లాడి ప్రభాకర్‌రావు ఎ.నర్సిరెడ్డి, వై.సంజీవరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈప్రాంతానికి చెందిన వివిధ క్లబ్బుల సారథులు, ప్రతినిధులు జిల్లా గవర్నర్ ను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ సమావేశంలో రీజియన్ కార్యదర్శులు పప్పు వెంకటరెడ్డి కన్నా శ్రీనివాసు, జోన్ చైర్మన్ ఫజ్జురి జయహరి తదితరులు పాల్గొన్నారు. జోన్ చైర్మన్ శ్రీభాశ్యం రఘు వందన చేశారు.



జిల్లా హానరరీ కమిటీ సమావేశంలో..

అనంతరం ఆబాద్ లయన్స్ భవన్ లో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అధ్యక్షతన జరిగిన జిల్లా హానరరీ కమిటీ జూన్ నెల సమావేశంలో జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణ విశేషాలతో పాటు అంతర్జాతీయ మహాసభ విశేషాలను సమావేశంలో ఆయన వివరించారు. అన్ని స్థాయిలలో మిషన్ 1.5 సభ్యత్వ గ్రోత్ గురించి అందరూ శ్రద్ధ వహించి 2027వ సంవత్సరాంతానికి చేయాలనే లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డా. చంద్రశేఖర్ ఆర్యా, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లు డా. కె.సుధాకర్ రెడ్డి, కె.గోవింద్‌రాజ్, డా. కె.రాజేందర్‌రెడ్డి, డా. డి.లవకుమార్‌రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, టి.లక్ష్మీనరసింహ రావు, ముచ్చ రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడిజి అంజయ్యకు పరామర్శ

అస్వస్థత గా ఉన్న సీనియర్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కాసం అంజయ్య ఇంటికి వెళ్లి జిల్లా గవర్నర్, పూర్వ జిల్లా గవర్నర్‌లు ఆయనను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకుని శేష జీవితమంతా లయన్స్ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశించారు.

గుడిసె వాసులందరికీ ఇండ్ల పట్టాలివ్వాలి: సీపీఎం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామా రెవెన్యూ శివారులో గల 178 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికి పట్టాలు ఇవ్వాలని సీపీఎం బచ్చన్నపేట మండల ఇన్‌ఛార్జ్ సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పేదలు వేసుకున్న గుడిసెలను సీపీఎం బృందం పరిశీలించారు. ఈసందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ 174 సర్వే నెంబర్‌లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ ప్రభుత్వం ఇండ్ల పట్టాల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రూ.ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ రూపొందించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలు గడిచినా ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. బచ్చన్నపేట మండలంలో ఇళ్ల స్థలాలు లేక డబుల్ బెడ్ రూమ్ రాక వేలాదిమంది అద్దె కొంపలలో నివాసం ఉంటూ వేలాది రూపాయల ఇంటి అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు సరైన ఉపాధి దొరకక, కూలీ దొరకక ఆర్థిక ఇబ్బందుల్లో పేద ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా 174 సర్వే నెంబర్‌లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని హితవుపలికారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటవ్వ, కడకంచి బాలరాజు పొన్నాల రాజవ్వ, మమత నవనీత, శోభ బుచ్చవ్వ, హంసవ్వ, సౌందర్య శైలజ కనకయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బందిపై దాడిని ఖండిస్తూ తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-కొడకండ్ల

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐపై జరిగిన దాడిని ఖండిస్తూ శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది పై దాడిని ఖండిస్తూ తహసీల్దార్‌చంద్రమోహన్‌కు రెవెన్యూ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరే‌శ్రీనివాస్ మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందిపై దాడి చేయడం అవివేకమని నిందితులను కఠినంగా శిక్షించి మళ్లీ రెవెన్యూ సిబ్బందిపై ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెవెన్యూ సిబ్బందిపై ప్రభుత్వంపై పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జులై 3న జాబ్ మేళా

ఉపాధి శిక్షణ శాఖాధికారి ఉమాదేవి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జులై 3న ప్రైవేటు రంగంలో జాబ్ మేళా ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఉపాధి శిక్షణ శాఖ జిల్లా అధికారి ఉమారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీలో 100 ఉద్యోగాలకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జూనియర్ కెమిస్ట్ (ప్రొడక్షన్) (50) ఉద్యోగానికి బీఎస్సీ కెమిస్ట్రీ, బీకాం, బిఏ విద్యార్హతగా నిర్ణయించారని, వీరికి సంవత్సరానికి రూ.2,60,000 వేతనం ఇస్తారని, జూనియర్ ఆఫీసర్ (20) ఉద్యోగానికి ఎమ్మెస్సీ ఆర్గానిక్, అనాలిటికల్, అప్లైడ్, ఇంటిగ్రేటిక్, ఇనార్గానిక్, జనరల్ కెమిస్ట్రీ విద్యార్హతగా నిర్ణయించారని, వీరికి రూ.2,60 వేల నుండి రూ. 2,80 వేల వరకు వార్షిక వేతనం ఉంటుందని, జూనియర్ టెక్నీషియన్)మెయింటెనెన్స్) (30) ఉద్యోగానికి ఐటిఐ ఫిట్టర్ లేదా మెకానిక్ లో డిప్లమా అర్హతగా నిర్ణయించారని, వీరికి రూ. 2,30 వేల సంవత్సర వేతనంగా నిర్ణయించారని, అన్ని ఉద్యోగాలకు 18 నుండి 27 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగులు జులై 3న కలెక్టరేట్లోని రెండవ ఫ్లోర్లో రూమ్ నెంబర్ 16 లో నిర్వహించే జాబ్ మేళా ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7995430401 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి రూ.ఐదువేల ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన బందారం అంజమ్మ మృతిచెందగా మధ్యతరగతి కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ రూ.5వేల ఆర్థిక సాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బందారం క్రాంతి, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జ్యోతి ఉమాపతి, గ్రామస్తులు శివయ్య, ధనంజయ, భద్రయ్య, నరసమ్మ, మల్లయ్య, సుదర్శన్ లు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పాకాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వల్లపురెడ్డి వెంకటరెడ్డి తల్లి రత్నమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మండలంలోని నిలిబండ తండ గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సెట్ రామ్ నాయక్ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలోఆ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ పాకాల మాజీ ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ లో 4వ తరగతి లో ప్రవేశాల కొరకు జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శనివారం జిల్లా స్థాయిలో ఎంపికలు నిర్వహించినట్టు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డు జంప్, 800 మీటర్ల రన్నింగ్, 6 ఇన్‌టూ 10మీటర్ల షటిల్‌రన్, మెడిసిన్ బాల్‌పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబులిటీ టెస్ట్ తదితర 7 అంశాలలో ఎంపికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనపరచిన వారిని జూలై 11వ తేదీన హకీంపేటలో రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి తెలిపారు.

పిల్లల బరువులు ఎత్తుల మేళా..

నవతెలంగాణ-నర్మెట్ట

సూపర్వైజర్ ఆద్వర్యంలో జి.సు నీతాదేవి. నర్మెట్ట మండలంలోని నర్మెట్ట గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ సెంటర్లలలోని 5సంవత్సరాలలోపు పిల్ల లకు సోమవారం బరువులు, ఎత్తులు చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల బరువులు ఎత్తులు తీయ డం జరిగింది. ఖచ్చితమైన బరువులు గుర్తించి అమె ఆన్‌లైన్‌లో న మెదు చేయడం, అదే విధంగా బలహీనంగా ఉన్నచిన్నారుల తల్లులతో మాట్లాడి తగిన సూచనలు చేశారు. . కేంద్రంలో అందించే ఆహారంతో పాటు ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టిచర్లు, శోభ, విజయలక్ష్మి, స్వరుపరాధి సజన, రజిత, ఎఎన్ఎం, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

ప్రజలందరూ పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ ప్రసాద్ అన్నారు. శనివారం మెయిన్‌రోడ్ పై నిర్మిస్తున్న కాల్వపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ రోడ్ లో అటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు కాల్వ నిర్మాణ కొలతలు పరిశీలించడం జరిగిందన్నారు. పాలకేంద్రం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు 50 ఫీట్ల మీదనే నిర్మాణం చేపడుతున్నామని ఎవరు కూడా వదంతులు నమ్మవద్దని, పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఒక దగ్గర 48 ఫీట్లు ఒక దగ్గర 50 ఫీట్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదులు అందినందున కొలతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని, పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, టౌన్ ప్లానింగ్ అధికారి ఖురేషి, కాంట్రాక్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్పీ

నవతెలంగాణ- గంగారం



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ స్వయంగా రైడ్స్ లో పాల్గొన్నారు. గుడుంబా తయారీ చేసే వస్తువులను ధ్వంసం చేపించారు .అక్కడ గ్రామస్థులు, యువతతో మాట్లాడి వారిలో చైతన్యం కలిగించి గుడుంబా వల్ల జరిగే నష్టాలు వివరించారు. అనంతరం గ్రామ ప్రజలతో గుడుంబాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పొనుగొండ్ల గ్రామంలో గ్రామస్థులు, యువకులు, విద్యార్థులతో మమేకమైయ్యారు. వారి కష్టసుఖాలు, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు అందించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. మహిళలంతా ఒక్కటయి తమ గ్రామంలో నుండి గుడుంబా ను తరిమికొట్టి మగవారిలో మార్పు తీసుకురావాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాస్, సీఐలు ఎస్ఐలు స్పెషల్ పార్టీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల వైస్ ఎంపీపీ ఆరే వీరన్న తండ్రి ఆరే కొమురయ్యం ఇటీవల స్వర్గస్తులవగా గాజులగట్టు లో వారి కుటుంబాన్ని టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ లు వేరువేరుగా సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, కిషన్‌నాయక్, సంపత్‌రావు వెంకన్న సోమునాయక్, సుధాకర్‌రావు, కటార్‌సింగ్, భీముడు, మోహన్, పొన్నాల యుగేందర్, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, గుండెగ ఎంపీటీసీ బోడ కిషన్‌నాయక్, సీనియర్ నాయకులు కట్టర్ సింగ్,మండల కో ఆప్షన్ నెంబర్ ఎండీ.రహిమ్ పాషా,మండల నాయకులు ఎదునూరి వెంకన్న వల్లెపు శ్రీనివాస్ చాగంటిభీముడు, మల్లయ్య, నాయిని ఐలయ్య, దేవెందర్ బోడ వీరన్న, వాంకుడోత్ వెంకన్నలు పాల్గొన్నారు.

సమస్యలు పట్టించుకోని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

కార్యాలయంలోనే ఎలక్ట్రానిక్ బైక్‌కు చార్జింగ్..

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రభుత్వ కార్యాలయాలలో ఏదైనా పని కోసం వెళ్తే గంటల తరబడి వేచి చూడాల్సిందే.. అడిగే వారు లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉంటారు.. అక్కడి సిబ్బంది. ఇది ఎక్కడో కాదు ఇనుగుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సంఘటన. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నా తహసీల్దార్ సెలవుల్లో ఉన్నారు. కేసముద్రం తహసీల్దార్‌ను ఇన్ చార్జిగా నియమించారు. ఇంకేముంది ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ కార్యాలయానికి రాకపోవడంతో ఇనుగుర్తి తహసీల్దార్ సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాట.. ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్, కింది స్థాయి సిబ్బంది సైతం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని, కార్యాలయానికి వెళ్లిన ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా తాహసిల్దార్ కార్యాలయంలోని ఓ అధికారిని తమ ఎలక్ట్రానిక్ బైక్‌కు అక్కడే ఉన్న కిటికీ లోనుంచి ఎలక్ట్రిక్ వైర్ సహాయంతో గుట్టు చాటుగా చార్జింగ్ ఎక్కిస్తున్న దృశ్యాన్ని 'నవతెలంగాణ' కెమెరాకు చిక్కింది. ఇలా చేసిన వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో.! లేదో వేచి చూడాల్సి ఉంది.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు కార్పొరేట్ కు ధీటుగా నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని కేజీబీవీ పాఠశాల, చిన్నవంగర ప్రాథమికోన్నత, బీసీ తండా ప్రాథమిక పాఠశాలలను స్థానిక ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్ తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులతో పాటుగా, పాఠశాలల్లో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత విద్య, పుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫామ్, భోజనం వంటి అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి, హెచ్‌ఎం లు భీమా నాయక్, దేవాదాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన సీహెచ్‌వో చందుకు సన్మానం

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిహెచ్‌ఓగా పని చేస్తూ శనివారం పదవి విరమణ పొందిన జర్పుల చందు దంపతులను డిఎంహెచ్ఓ కళావతి, డిప్యూటీ డిఎం హెచ్‌ఓ అంబరీషలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ చందు చేసిన సేవల గురించి కొనియాడారు. ఈకార్యక్రమంలో పరకాల స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కొప్పుల. శంకర్, మెడికల్ సిబ్బంది, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సర్వీస్‌లు పెంచాలి

నవతెలంగాణ-గార్ల



జిల్లా కేంద్రంతో పాటు ఇల్లందు, ఖమ్మం డిపోల నుండి గార్ల మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఇల్లందు, మానుకోట, ఖమ్మం, కొత్త గూడెం తదితర ప్రాంతాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్యాసింజర్ రైళ్లు పదే పదే రద్దు అవుతుండటం వలన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ప్రయాణికులు, వ్యాపారస్తులు, పట్టణ ప్రాంతాలకు వెళ్ళే కూలీ లు, కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఖమ్మం నుండి పోచారం మీదుగా మండల కేంద్రానికి గతంలో రోజు కు 5 ట్రిప్పుల బస్సు సర్వీసు ఉండేదని కాని ఇప్పుడు రెండు ట్రిప్పుల బస్సు సౌకర్యం ఉండటం వలన ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇల్లందు నుండి నగరం, బాలాజీ తండా మీదుగా మండల కేంద్రానికి నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు. అయా ప్రాంతాలలో బస్సు సర్వీసులు పూర్తి స్థాయిలో లేక పోవడం వలన మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సర్వీసును మహిళలు వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యలు సర్వీసు పెంచేందుకు కృషి చేయాలని కోరారు..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండల కేంద్రంలోని, అయ్యాగారిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్ తండ్రి మలిశెట్టి సోమయ్య(80) శుక్రవారం రాత్రి అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్ రెడ్డి, సోమయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పొడిగింపా.. అధికారుల పాలనా..?



త్వరలో ముగియనున్న జెడ్పీ, మండల అధ్యక్షుల పదవీకాలం

ప్రభుత్వ నిర్ణయానికై ఎదురుచూపులు

నవతెలంగాణ-తొర్రూరు

జెడ్పి, ఎంపీపీ మండల అధ్యక్ష పదవీకాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. వాటికి ఇప్పట్లో ఎన్నికలు జరపటం సాధ్యం కాదు. ఎందుకంటే ముందుగా రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో నాలుగు నెలలుగా అధికారుల పాలన కొనసాగుతుంది. ఈనేపథ్యంలో జడ్పీ మండలాధ్యక్షుల పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగిస్తుందా..? లేక వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమిస్తుందా..? అనేదానిపై స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్‌ల పదవీకాలం గత ఫిబ్రవరి 2 న ముగియడంతో ప్రత్యేక అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అలాగే జూలై 3న మండల అధ్యక్షుల పదవులు ముగుస్తుండగా, 4న జిల్లా పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అయితే ప్రభుత్వం ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.రెండు లక్షల రైతు రుణాలు మాఫీ చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆగస్టు 15 నాటికి రుణాలు మాఫీ చేసి అక్టోబర్‌లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరుగుతుంది.

రిజర్వేషన్లు ఖరారు అయ్యాకనే..

ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా రిజర్వేషన్లు ఖరారు చేసి, ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపించాల్సి ఉంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2019 లో పంచాయతీ, ప్రాదేశిక రిజర్వేషన్లను పదేళ్ల వర్తించేలా అప్పట్లో చట్టం చేసింది. కానికాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దుచేసి కొత్తగా తమకు అనుకూలంగా రిజర్వేషన్లను రూపొందిస్తుందా..? లేక గత ప్రభుత్వం ఖరారు చేసిన విధంగానే కొనసాగిస్తుందా..? అనేది వేచి చూడాల్సిందే. కాని ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొందరు ఎంపీపీలు, జడ్పిటిసిలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

కొనసాగిస్తారని ఆశ..

మరికొన్ని రోజుల్లో ముగియనున్న జెడ్పి, ఎంపీపీల పదవీ కాలాన్ని మరికొన్ని నెలలపాటు పొడిగించే అవకాశం ఉందని పలువురు ఎంపీటీసీ, ఎంపీపీలు ఆశపడుతున్నట్లు సమాచారం. కాని గతంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియగానే ప్రభుత్వం వెంటనే ప్రత్యేక అధికారులను నియమించి రికార్డులను స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు వీరికి కూడా అదే విధమైన ఆదేశాలు ఇస్తుందా? లేక మరికొన్ని నెలలపాటు పొడిగిస్తుందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వీరికి పదవీకాలం పొడిగిస్తే సర్పంచ్‌లుగా పనిచేసిన వారి నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

మండల సర్వేసభ్య సమావేశంలో ఎంపీపీ

నవతెలంగాణ-మరిపెడ



అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని, గత ఐదు సంవత్సరాల నాపదవీకాలంలో అధికారులు పనిచేసినా చేయకపోయినా సర్దుకుపోయినామని ఇప్పుడు అధికారుల పాలన ఏర్పడిన సందర్భంలో అధికారులు ప్రజలకు సేవ చేయాలని మరిపెడ ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు అన్నారు. శనివారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయం లో చివరి జనరల్ బాడీ సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది, ఈ సభకు జెడ్పిటిసి సభ్యురాలు తేజావత్ శారద రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, ఎంపీడీవో జి.రేవతి తో కలిసి ఎంపీపీ అరుణ రాంబాబులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ముందుగా వ్యవసాయ శాఖపై సమీక్షించారు. మండలంలో గత సంవత్సరం 9800 ఎకరాలలో సాగు చేయగా ఈ సంవత్సరం 10500 ఎకరాలలో వ్యవసాయం సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ తెలిపారు. వరి 18300 ఎకరాలు, పెసర గత సంవత్సరం 500 ఎకరాలు సాగు చేయగా ఈ సంవత్సరం పెసర కేవలం 150 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారని వివరించారు. మిర్చి గత సంవత్సరం 8600 ఎకరాలలో సాగు చేయగా ఇంచుమించుగా ఈ సంవత్సరం కూడా అంతే సాగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు బీమా పథకం కింద ఇప్పటివరకు 94 మంది రైతులు చనిపోగా, 76 మందికి 7 కోట్ల 80 లక్షల రూపాయలను జీవిత బీమా పథకం కింద చెక్కులను చెల్లించినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా అమలు చేస్తామని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ తరపున మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి నాయక్ పాల్గొని ప్రగతి నివేదికను వివరించారు. మండలంలో ఈ 90 రోజుల కాలంలో 242 గర్భిణీ స్త్రీలు ఉండగా 76 మంది ప్రభుత్వ దావకానలో డెలివరీ కాగా, 117 మంది ప్రవేట్ హాస్పిటల్ లో డెలివరీ అయినట్లు తెలిపారు 150 మందికి ఆపరేషన్లు జరిగినట్లు పేర్కొన్నారు. మండలంలో టీబీ వ్యాధిగ్రహస్తులకు పరీక్షలు చేయగా 62 మందిని టీబీ ఉన్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. 12 మంది కుష్టి వ్యాధి ఉన్నారని, 1200 మందికి మలేరియా పరీక్షలు నిర్వహించగా ఎవరికి మలేరియా జబ్బు లేదన్నారు. ఇప్పటివరకు 2500 మందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 1186 మంది బిపి చెక్ చేయడం జరిగిందన్నారు. 90 శాతం ప్రభుత్వ దావఖానలో ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్నట్లు చాలా మంది పిల్లలకు నూలు పురుగులు మందులు వేసినట్లు తెలిపారు . ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అందరి సహకారంతో ప్రజా ఆరోగ్యాన్ని రక్షించుకోవడం జరుగుతుందని వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రవి సూచించారు. విద్యుత్ శాఖ పై సమీక్షిస్తుండగా సభ్యులు విద్యుత్తు అధికారులపై మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో ఇటీవల కాలంలో విద్యుత్తు వైర్లకు తగిలి విద్యుత్ షాక్ తో పశువులు మృత్యువాత పడినట్లు ఎంపిటిసి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జెడ్పిటిసి సభ్యురాలు తేజావత్ శారద రవీందర్‌నాయక్ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే మూలమర్రి తండలో ఓ ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైందని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో ఆ కుటుంబం సర్వస్వం కోల్పోవడం జరిగిందన్నారు .ఇప్పటికీ చాలా గ్రామాలలో మిడిల్ పోల్స్ లేక రైతులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యుత్ అధికారులు మొద్దు నిద్ర విడాలని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది, అనంతరం వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించగా, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ శేషాషయనం, విద్యుత్ అధికారులు పావని, అజయ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ శ్రీనివాస్‌నాయక్, ఏపీఎం రాములునాయక్, ఏపీవో మంగమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మిషన్ భగీరథ ఏఈలు విష్ణువర్ధన్, ప్రదీప్, నామ రాకేష్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శేషషయనం సేవలు కృషి అభినందనీయం



పదవి విరమణ సన్మానంలో మరిపెడ ఎంపీడీవో జి.రేవతి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా సుదీర్ఘంగా పనిచేసిన ఆచ్చి వెంకట శేషశయనం సేవలు మరవలేమని మరిపెడ మండల ఎంపీడీవో జి. రేవతి అన్నారు. శనివారం మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో పదవీ విరమణ పొందిన ఆయనను ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ రవీందర్ నాయక్ , ఎంపీడీవో జి రేవతి, పంచాయతీ కార్యదర్శుల యూనియన్ సభ్యులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో రేవతి మాట్లాడుతూ ఓపికతో విధులు నిర్వహిస్తూ వచ్చిన వారికి చక్కగా సమాధానం చెప్పడంలో శేషశయనం సేవలు ఆయన కృషి అభినందనీయమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఆయన ఎక్కడ ఉన్న ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వెలసిల్లాలని, శేషా జీవితం సాగాలని పలువురు అభినందించారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించి ఆయనకు జ్ఞాపక మెమోంటోస్ అందజేశారు. ఈకార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాదే అశోక్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు తాళ్లపల్లి రఘు, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల యూనియన్ జిల్లా కన్వీనర్ దొంతు లెనిన్, నాయకులు జక్కుల నరేష్, సుమలత, విక్రమ్, శ్రీనివాస్ , వెంకన్న, దశరథం, రవికుమార్ , మధుకర్, నరేష్, అశోక్, రమేష్, యామని, మంజుల, అనురాధ, యాకూబ్ పాషా, లతా ప్రియదర్శిని, సరిత, లావణ్య, కృష్ణ కుమార్, దివ్య, ప్రణయ్, రవి, శ్రీలత, ఉమేష్, నరేష్ ,ఆశ్ర, రమేష్, సజన, సురేష్, ఎండి తహేర, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి: డీఈ

నవతెలంగాణ-గూడూరు



వర్షాకాలంలో ప్రజలకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలని మెరుగైన సేవలు అందించి విద్యుత్ సరఫరా ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పి.విజయ్ కుమార్ అన్నారు. శనివారం గూడూరు సబ్ డివజన్ పరిధి గూడూరు అయోధ్యపూరం సెక్షన్‌ల విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు గూడూరు సబ్ డివిజినల్ అధికారి కె.కవిత ఆధ్వర్యంలో ఈసమావేశం జరిగింది. ఈసమావేశానికి హాజరైన మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పి.విజయ్ కుమార్ మాట్లా డుతూ ప్రతీ 33కేవీ/ 11కేవీ లైన్, నియంత్రికలు మైంటెనెన్స్ చేయాలన్నారు. వర్షా కాలంలో చేసే పనుల వద్ద అప్రమత్తంగా ఉండి చేయాలన్నారు లూజ్ లైన్ లు, ఒరిగిన పోల్ లు ఉంటే వెంటనే తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు మండలం పరిధి లో 142 ఒరిగిన పోల్ లు సరి చేశారని 200 మేర లూజ్ లైన్ లు సవరించాలని ఆదేశించారు. వర్షాకాలం లో విద్యుత్ విని యోగదారులు సొంతంగా విద్యుత్ మరమ్మత్తులు చేసుకోకుండా అవగాహన పెంపొందించాలన్నారు బ్రహ్మణపల్లి లో ఒరిగిన పోల్ సరిచేయడాన్ని పర్యవేక్షించారు. ఈసమావేశంలోఈ సమావేశంలో గూడూరు ఏఈ ప్రణీత్, అయోధ్యాపురం ఏఈ అమ్ములు సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

గామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని పలు గ్రామాలలో స్థానికులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యాసిశ్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం అమర్ సింగ్ తండాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామ పెద్దలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో గ్రామంలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. స్థానికంగానే పెన్షన్లు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు హపావత్ గోపి నాయక్, మాజీ ఎంపీటీసీ జాటోత్ నాను, మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్, మండల యూత్ నాయకులు హపావత్ సురేందర్‌నాయక్, జాటోత్ బిచ్చ, భూక్యా రమేష్, మెహన్, జాటోత్ సుందర్, జాటోత్ దంజి, మంజి, ఖాను,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక ఆత్మహత్యకు పురుగుమందే కారణమా..?

రూ.50 వేల నష్టపరిహారం చెల్లించిన ఫర్టిలైజర్ షాపు యజమాని

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని చీకటియపాలెం గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేసి పెళ్లి చేసుకుంటానని శారీరకంగా అనుభవించి చివరికి మోసం చేసి ఆమె ఆత్మహత్య చేసుకుని పురుగుల మందు తాగి చనిపోవడానికి కారణమైన సాధు సైదులు ఆటోడ్రైవర్ మాటేడు అనే అతనిపై బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు తొర్రూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మైనర్ బాలిక తొర్రూర్ లోని కళాశాలలో చదువుకోవడానికి వచ్చిన అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసి పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడంతో గతి లేని పరిస్థితిలో తొర్రూర్ పట్టణంలోని శ్రీలక్ష్మి గణపతి ట్రేడర్స్ అండ్ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాప్ లో నిషేధిత గడ్డి మందును కొనుగోలు చేసి మందు తాగి శుక్రవారం మైనర్ బాలిక చనిపోయింది.

నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు గడ్డి మందు అమ్మకం...

మండలంలోని ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు గడ్డి మందు విక్రయించడంతో తెలిసి తెలియని వయసులో అమ్మాయి గడ్డి మందు తాగి చనిపోయింది నిబంధనలు పాటించకుండా మైనర్లకు, అత్యధిక ధరలకు ధనార్జనే ధ్యేయంగా మైనర్లకు గడ్డి మందు విక్రయించి మండలంలోని రైతులకు అత్యధికంగా మందు బస్తాలపై అధిక ధరలు అమ్ముతూ రైతులకు పురుగుమందులను ఇష్టం వచ్చిన రీతిలో అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నాసిరకం విత్తనాలు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారు.. మైనర్లకు గడ్డి మందు ఎలా విక్రయిస్తారని గ్రామంలోని ప్రజలు ప్రశ్నించడంతో పెద్దమనుషుల సమక్షంలో రూ.50 వేల నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నాడు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫర్టిలైజర్ షాపు యజమానులు ఆడిందే ఆటగా నడుస్తోంది ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు..

లారీ ఢీ.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంలో శనివారం లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండి ఖమ్మం రహదారిపై తొర్రూరు బస్టాండ్ సమీపంలో రోడ్డు క్రాస్ చేస్తున్న నంగునూరు నాగన్న (62)ను లారీ (ఎపి 37 టిసి 9549) ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడు నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందినవాడు. లారీని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

గుడుంబా స్థావరాలపై దాడులు...

నవతెలంగాణ-ఇనుగుర్తి

నాటు సారా తయారు కేంద్రాలపై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఇనుగుర్తి మండలం లోని కోమటిపల్లి శివారు తారా సింగ్ తండా గ్రామ పరిధిలోని రేకుల తండాలో శనివారం దాడులు నిర్వహించిన పోలీసులు 300 లీటర్ల బెల్లం పాకం 50 కేజీల నల్ల బెల్లం 50 లీటర్ల నాటు సారాను కనిపెట్టి ధ్వంసం చేశారు. నాటు సారాలకు ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర పాత్రలను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో నాటుసార నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈదాడులలో ఇన్స్‌పెక్టర్‌బాలాజీ వరప్రసాద్, ఐటి కార్ ఎస్సై జితేందర్, కేసముద్రం సెకండ్ ఎస్సై రాజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంజనా పురంలో..

గార్ల:

ప్రభుత్వ నిషేధిత నాటు సారా ను అక్రమంగా తయారు చేసినా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జీనత్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మండలంలోని అంజనాపురం గ్రామంలో శనివారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 17 లీటర్ల నాటు సారా, 200 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్న గ్రామానికి చెందిన గుగులోత్ శాంతి, ఇస్లావత్ జ్యోతిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రియాజ్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు

మరిపెడ:

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం మరిపెడ మండలంలోని గుడుంబా స్థావరాలపై సీఐ హతీరాంనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ జాల్ తండాలో నిషేధిత 20లీటర్ల సారయి, 300లీటర్ల బెల్లం పానకం గుర్తించారు. అనంతరం సారాయి స్వాధీనం చేసుకుని, బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ హతిరాం తెలిపారు. ఎస్సై గంద్ర సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయడం అభినందనీయం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఉపాధ్యాయులు విద్యావ్యవస్థలో అంకితభావంతో పనిచేయడంతో పాటు ఎంతోమంది పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయం అని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకాభద్రి నారాయణ, ఎంఈఓ రాములు అన్నారు శనివారం మండలంలోని గుర్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న దుర్సోజు భాస్కరాచారి పదవి విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రభుత్వం విద్యారంగం కోసం అత్యధికంగా నిధులు ఖర్చు చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు . భాస్కరాచారి గత 35 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉంటూ ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నంత స్థానంలో నిలిపిన ఘనత అని కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా కార్యదర్శి పాఠశాల హెచ్‌ఎం మిర్యాల సతీష్‌రెడ్డి. సోమిరెడ్డి శ్రీనివాస్, బివిరావు, వేణు మాధవరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
ఆదివారం జూన్ 30, 2024 www.navatelangana.com

జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారంలో ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో శనివారం జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదలు, భూకంపం, రోడ్డు ప్రమాదాలు, ఆకస్మిక గుండెపోటు తదితర ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు, వాలంటీర్లకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్‌కుమార్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో సుమనవాణి, ప్రత్యేక అధికారి అప్పయ్య, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ



విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఆదర్శప్రాయమైన ధైర్య సాహసాలు, నిబద్ధతతో కూడిన వత్తి నైపుణ్యాలతో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆపదలో ఉన్న వారిని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చింత సరోజిని, ఎంపీఓ శ్రీధర్‌రావు, ఆర్ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, ఎన్‌డిఆర్ఎఫ్ టీం సభ్యులు హెచ్ రవికుమార్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగదీష్‌ది ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ ఉద్యమ కెరటం ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ జిల్లా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని మండల ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కుసుమ జగదీష్ ప్రథమ వర్ధంతి సభ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కుసుమ జగదీష్ ఆశయాలు ములుగు జిల్లా నాయకత్వంలో ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ బాబర్, ఉట్ల పథ్వీరాజ్, సీనియర్ నాయకులు డాక్టర్ హేమాద్రి, మాజీ సర్పంచ్ వాగ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్, అధికార ప్రతినిధి బూరెటి మధు పాల్గొన్నారు.



క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుల రవి

నవతెలంగాణ-ములుగు

మండల స్థాయిలో పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి క్రీడా ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం క్రీడల డైరెక్టర్, హైదరాబాద్ ఆదేశాల ప్రకారం హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ పాఠశాలలో ప్రవేశాలకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి శనివారం తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులతో జూన్ 28, 29వ తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశామని అన్నారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులు జూలై 7న హైదరాబాద్‌లోని హకీంపేట్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల పీఈడీ, పీఈటీలు, తల్లిదండ్రులు చొరవ తీసుకొని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ విద్యార్థులు జూలై 7వ తేదీన హకీంపేట్ పాఠశాలల్లో రిపోర్ట్ చేసుకోవాలని కోరారు.

మోడల్‌కాలనీలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే

నవతెలంగాణ-ధర్మసాగర్

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా మండల కేంద్రంలోని మోడల్‌కాలనీలో 15 నుండి 49 ఏళ్ల మహిళలకు, 0-5 పిల్లల ఆరోగ్య సమస్యలపై శనివారం సర్వే నిర్వహించినట్లు సర్వే సూపర్‌వైజర్ నారాయణ మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్ల పిల్లలకు ఎదుగుదలలో బరువుకు తగ్గట్టుగా తగ్గట్టుగా ఎత్తుఉన్నారా లేరా అని పరీక్షించామని తెలిపారు. 15-45 ఏళ్ల మహిళలకు బిపి,షుగర్, ఫీవర్, థైరాయిడ్ లాంటి వ్యాధులతో పాటు కరోనా వ్యాక్సిన్ లాంటి తదితర వివరాలను సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఆశావర్కర్లు సుమలత, సునీత, ఫీల్డ్‌ఇన్వెస్ట్ గేటర్ ఆదిలక్ష్మి, భవాని, రమ్య, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లోనే ప్రభుత్వానికి ఇంత భయమా..?

పేరుకేమో ప్రజా ప్రభుత్వం... చూడబోతే విద్యార్థుల అక్రమ నిర్బంధం..

కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరు నెలల్లోనే ప్రభుత్వానికి ఇంత భయమా..? అని కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్ ప్రశ్నించారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం క్యాంపస్ ఇంచార్జి జెట్టి రాజేందర్‌ను హసన్ పర్తి మండలం బైరాన్‌పల్లి గ్రామంలోని వారి నివాసంలో అదుపులోకి తీసుకున్న యూనివర్సిటీ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, సురేష్‌లు కేయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరితో పాటు పలువురు విద్యార్థి నాయకులను, నిరుద్యోగులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కేయూ పోలీసుల అదుపులో ఉన్న జెట్టి రాజేందర్ మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షంగా ఉద్యమ పార్టీ ఉంటే ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీది ప్రజా ప్రభుత్వమే కదా మరి మీ వరంగల్ జిల్లా పర్యటనకు ఇంత పోలీసు పహారా ఎందుకు..? మాకు ఈ నిర్బంధాలు, పోలీసుల బైండోవర్లు ఎందుకని ప్రశ్నించారు. ఇవన్నీ మాకు కొత్తేమీ కాదన్నారు. యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులు చూస్తే ప్రభుత్వం ఎంత బలహీనంగా ఉందో అర్థమ వుతుందన్నారు. ఈ రాష్ట్రంలో రాబందుల పాలన నడు స్తుందన్నారు. త్వరలోనే విద్యార్థి ఉద్యమాలతో రాబం దులను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం, విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతం చేసి సమస్యల సాధన కోసం కృషి చేస్తామన్నారు.

గురుకులంలో కార్పొరేషన్ మార్క్

అడ్డదిడ్డంగా పైపులైన్ తవ్వకాలు
అస్తవ్యస్తమైన పారిశుద్ధ్యం
కంపు కొడుతున్న డ్రైనేజీ
ఇబ్బందులు పడుతున్న విద్యార్థినీలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ లేక సంబంధిత కాంట్రాక్టర్లు అడ్డదిడ్డంగా పనులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానాను గండికొడుతున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రజోపయోగమైన పనులపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల విద్యాలయం ఆవరణలో ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేసింది. ఈ ట్యాంకు ద్వారా గురుకుల ఆవరణ నుంచి పద్మశాలి కాలనీ వరకు కొత్తగా పైపులైన్ కోసం గుంతలు తవ్వారు. నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు సంబంధిత కాంట్రాక్టర్ గుంతలు పూడ్చి వేసి పైపులైన్




పునరుద్ధరణ పనులు చేపట్టకపోవడంతో ఇటు విద్యార్థినీలు, అటు కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గురుకులం ఆవరణలో గుంతలు తీయడం వల్ల డ్రైనేజీ పైపులైన్ పూర్తిగా దెబ్బతిని మురుగునీరు బయటకు రావడంతో గురుకుల ఆవరణ కంపు కొడుతుందని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా పైపులైన్ నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండడంతో తాగునీటి కోసం కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత కార్పొరేషన్ అధికారులు తక్షణం స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పెండింగ్‌లో ఉన్న పైపులైన్ నిర్మాణ పనులతో పాటు గురుకులం ఆవరణలో దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని అధికారులు కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మతుల కుటుంబాలకు చెక్కుల ను అందజేసిన విశాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, శనివారం కేడీసిసి బ్యాంకు ఎల్కతుర్తి బ్రాంచ్ నందు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కులను ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్కతుర్తి బ్రాంచ్ లో ముగ్గురు ఖాతాదారులు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించినారు. అంతకుమునుపే వారి పేరును బీమా చేయించినందున భీమా మొత్తం ఆరు లక్షలు (ఒక్కొక్కరికి రెండు లక్షల) చొప్పున వారి కుటుంబ సభ్యులుగా శ్రీమతి గునిగంటి సరిత దండ పెల్లి, శ్రీమతి అయిలబోయిన లత మాణిక్యపూర్, లోల్లేటి శ్రీలత చింతలపల్లి లకు శ్రీ రవీందర్ గౌడ్, మేనేజర్ ప్రవంతి చేతుల మీదుగా అందజేశారు, వారు మాట్లాడుతూ, ఖాతాదారుల సంక్షేమ తమ లక్ష్యం అన్నారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి మరియు



సురక్ష బీమా యోజన లో పథకంలో భాగంగా బీమా సౌకర్యం కేవలం 456 రూపాయలు చెల్లించి బీమా సౌకర్యం పొందగలరని చెప్పారు. అందులో భాగంగానే మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు మేనేజర్ ప్రవంతి, ఫీల్డ్ ఆఫీసర్ మోడెం ప్రవీణ్, సొసైటీ వైస్ చైర్మన్ శేషగిరి, లింగమూర్తి పాల్గొన్నారు.

యువకుడిపై రేప్ కేసు నమోదు: సీఐ

నవతెలంగాణ-కమలాపూర్

మాయమాటలు చెప్పి శారీరకంగా లోపర్చుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాధితురాలు మేన మామ తన మేన కోడలు ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లి పోయింది అని ఆమె ఆచూకీ దొరకడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి తప్పిపోయిన అమ్మాయిని బాధితురాలను వెతికి పట్టుకొని అమ్మాయిని విచారించగా ఇన్‌స్టాగ్రామ్‌లో కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన మల్లోడ్డి శంకర్ బాధిత అమ్మాయికి మాయ మాటలు చెప్పి శారీరకంగా లోపర్చుకున్నట్లు బాధితురాలు తెలిపారు. అమ్మాయికి మాయ మాటలు చెప్పి శారీరకంగా లోపర్చుకున్న శంకర్‌పై రేప్ కేసు ,పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అతడిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ హరికష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ హరికష్ణ మాట్లాడుతూ పిల్లలు ఫోన్లను ఉపయోగించేటప్పుడు తమ పిల్లలు ఫోన్లో ఏం చేస్తున్నారనే దానిపై నిఘా ఉంచాలని, వారిపట్ల తగు జాగ్రత్తలు తీసుకొని ఇలాంటి వారి వలలో పడకుండా ఉండాలని సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసేలా కృషి చేయాలని కోరుతూ శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని క్యాంప్ ఆఫీసులో కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7వేల కోట్ల రూపాయల పైచిలుకు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలనీ, నిధులు ఇవ్వకపోవడం ద్వారా మదేండ్లుగా 2021 – 22 విద్యా సంవత్సరంలో సగం బకాయిలు.. 2023–24. మొత్తం బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకు, ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బంది కరంగా మారింది. ఈ విషయంలో మీరు శనివారం జిల్లాకు అభివృద్ధి శంకుస్థాపనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విద్యా ర్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ హను మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషా బోయిన సంతోష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తక్షణం సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, మాలోతు శ్రీనివాస్, శివ నక్కల హేమంతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలి

నవతెలంగాణ- ఇనుగుర్తి



ఒకపక్క ఎండలు రోజుకింత ముదురుతూ కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దడినెలకొంటే మరికొన్ని చోట్ల పంచాయతీ సిబ్బంది, వాటర్ మెన్ , అధికారుల నిర్లక్ష్యంతో తాగునీరు వృధాగా పోతుంది. నీటి వృధాను అరికట్టాలని తండావాసులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఇనుగుర్తి మండలంలోని మీట్యా తండా గ్రామపంచాయతీ లోని మర్రికుంట తండాలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుంచి తాగునీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజుల నుండి అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని తండాకు తాగునీటి ఇబ్బందులవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలని కోరారు.



అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజలను ఆర్థిక క్షోభకు గురి చేస్తున్నారని దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగారపు ప్రేమ్ కుమార్ ఆరోపించారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని ఫీజులు వసూలు చేస్తున్న పలు పాఠశాలలపై నియంత్రన చట్టం తీసుకొచ్చి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలని, విద్య హక్కు చట్టాన్ని అమలుపరిచేలా అధికారులు చొరవ తీసుకొని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్ని వసతులు కలిగేలా చూడాలని ఆయన కోరారు. స్పోర్ట్స్, డెస్క్, బుక్స్, లైబ్రరీ, వ్యాన్, ఎగ్జామినేషన్ ఫీజ్, యూనిఫామ్ ఇతర డొనేషన్ ల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వీరిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో దళిత నిరుపేద సంఘం జిల్లా అధ్యక్షులు బందు వెంకన్న, అశోక్, యాకన్న, మల్లేశు, బాబు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజ్ పై ప్రధాని మోడీ బాధ్యత వహించాలి: పీడీఎస్‌యూ

నవతెలంగాణ-బయ్యారం

ఎంబిబిఎస్ ఇతర వైద్య, విద్య, కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్ యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ ఇతర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కొరకు నిర్వహించిన నీట్ యూజీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు దేశ ప్రధాని మోడీ ఇప్పటి వరకు స్పందించకపోవడం సిగ్గుచేటని, బీహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్న పత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని వారు మండిపడ్డారు. నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తవిస్తుందన్నారు.ప. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బిజెపి హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నదన్నారు. ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను విడుదల తేదీలను పది రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. నీట్ పరీక్షలను రాష్ట్రాల పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అరవింద్, జైపాల్, ప్రకాష్, రాజు, మహేందర్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డీఈవో కార్యాలయం నిర్లక్ష్యంతో.. దళిత మహిళ ఉపాధ్యాయులకు అన్యాయం..

టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ

నవతెలంగాణ- మరిపెడ

డిఇఓ కార్యాలయ అధికారుల నిర్లక్ష్యంతో ఎనిమిది మంది దళిత మహిళ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో అన్యాయం జరిగిందని వారికి న్యాయం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల బదిలీల నియామకాలలో అధికారులు నిబంధనలకు నీళ్లు వదిలారని టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల కమిటీ ఆరోపించింది. శనివారం ఈ మేరకు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల అధ్యక్ష కార్యదర్శులు జి.గోవర్ధన్, సిహెచ్.ప్రభాకర్‌రావులు మాట్లాడుతూ ఎట్టకేలకు చుక్క తెగి పడ్డట్టు ట్రాన్స్ఫర్లు కొన్ని ఏండ్ల తరువాత ప్రమోషన్లు జరిగినట్లు తెలిపారు .అవి ఒక్క అడుగు ముందుకు, రెండు అడుగులు వెనుకకు పడ్డ చందాన,కోర్టుల కేసులతో అధికారుల నిర్లక్ష్యంతో ముందుబడ్డ ప్రమోషన్లు ట్రాన్స్ఫర్స్ ఈనెల 18న జరిగినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోస్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో మహబూబాబాద్ జిల్లాలో దళిత మహిళలకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్ల ఆధారంగాచేసుకొని సీనియార్టీ లిస్టు ప్రకటించడం జరిగిందన్నారు. అందులో రిజర్వేషన్లకు అనుగుణంగా దళిత మహిళ ఉపాధ్యాయురాలకు దక్కవలసిన ప్రమోషన్లు దక్కకుండా దక్కకుండా పోయినాయని విమర్శించారు. దీంతోఆ ఉపాధ్యాయుయు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని వివరించారు.ఎస్సీ మహిళా స్థానంలో ప్రమోషన్ పొందవలసిన మహిళా ఉపాధ్యాయురాలు ఎనిమిది మందికి దక్కకుండా పోయింది. మహబూబాబాద్ డిఈవోకార్యాలయంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా 8 మంది మహిళా ఉపాధ్యాయులు అన్యాయానికి గురయ్యారని, ఈ తప్పిదం గురించి సామాజిక స్పృహ కలిగిన సంఘాలు అధికారులకు విన్నవించిన ఇంతవరకు నష్టపోయిన సోదరీమణులకు న్యాయం జరగకపోవటంతో వారు ఎంతగానో మనోవేదన గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జరిగిన తప్పిదాన్ని సరి దిద్దుకుంటూ ప్రమోషన్ కోల్పోయిన ఎస్సీ మహిళా ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ మరిపెడ మండల శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిఎడల పలు ప్రజా సంఘాలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.

గిరిజనులకు కేటాయించిన ఇండ్ల స్థలాలు వారికే ఇవ్వాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం తహసీల్దార్ ఆదేశాల మేరకు మండల గిర్ధావరి బాబు వచ్చి కెసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్ భూక్యారామ్ తండా చెందిన 42 మందికి ఇండ్ల స్థలాలు పొజిషన్ అలాట్మెంట్ చేయడం జరిగింది. లబ్ధిదారులు వారి యొక్క ప్లేస్ ను చదును చేసుకొని ముగ్గు పోసుకొని కొందరు పిల్లర్‌లు, ఇనుప బుట్టలు కట్టుకొని ఇంటి నిర్మాణం ప్రారంభించడం జరిగింది. స్థానికంగా ఉండే కాంగ్రెస్ లీడర్లు ఇట్టి నిర్మాణాన్ని చూసి ఓర్చుకోలేక అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది. కాబట్టి కాంగ్రెస్ పార్టీ లీడర్లకు తప్పించి వేరే వాళ్ళు తీసుకున్నారని ఉద్దేశంతో రాజకీయ నాయకులు అండదండలతో వారందరూ ముక్కుమూడిగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన తెలపడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఆసరా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెలపడంతో ఇంటి నిర్మాణాన్ని అర్జెంటుగా ఆపవలసిందిగా, మా పనులను ఎక్కడికి అక్కడ నిలిపివేయడం జరిగింది. కేసముద్రం మండల ఎమ్మార్వో . ఇంటి నిర్మాణము కట్టుకోమని పొజిషన్ అలాట్మెంట్ చేసిన అధికారి మళ్ళీ ఇంటి నిర్మాణం ఆపడంలో స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడి తోటి గిరిజనుల ఇంటి నిర్మాణాన్ని ఆపివేయడం జరిగింది. దాదాపుగా లక్ష వరకు వడ్డీకి తెచ్చి ఇంటి నిర్మాణం ప్రారంభించిన స్థానిక గిరిజనులకు ఇంటి నిర్మాణాన్ని ఆపివేయవలసిందిగా ఎమ్మార్వో చెప్పడంతో లబోదిబోమని మొత్తుకుంటూ స్థానిక



గిరిజనులు వారికి కేటాయించిన ఇంటి స్థలం ముందు రోడ్డుకు అడ్డంగా ధర్నా చేయడం జరిగింది. ఇకనైనా స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడికి గురి కాకుండా అధికారులు గిరిజనులకు కేటాయించిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణాలు జరిగేలా చూడవలసిందిగా కోరుతున్నారు. ఈధర్నాలో భూక్యా రమేష్, జాటోతూ వెంకన్న, జాటోతూ వల్య, జాటోతూ యాకుబ్, లకావత్ నరేష్, బోడ విజేందర్, వాంకుడోతూ వెంకన్న, లకావత్ చిన్ని, వాంకుడోతూ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ కళాశాలల పురోభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఫ్రీ నోట్స్ బుక్స్ పంపిణీ చేయాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో నారాయణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారని వారికి సరైన వసతులు ప్రభుత్వ కళాశాలలో కల్పించి, మధ్యాహ్నం భోజనము ,ఫ్రీ నోట్స్ అందించడం వలన బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రుల పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం కళాశాలల పురోభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ గంటి రవి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిరుమలరావు, ఒకేషనల్ విభాగం రాష్ట్ర సెక్రటరీ పోడేటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో..సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధు, రాములు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొని సామూహిక అక్షరాభ్యాసంచేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి బయట ఎవరూ కూడా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువు నేర్చుకోవాలని, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.